aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
గురువారం
11-06-2026 సంపుటి : 01 సంచిక : 80 పేజీలు : 08 వెల : ₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
besqati.com
Contact : info@besqati.com


Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com

# కుప్పకూలిన పాక్ ఆర్మీ హెలికాప్టర్

- 20 మంది సైనికులు మృతి?
- టేకాఫ్ అవుతుండగా సాంకేతిక లోపం.. నీలమ్ వ్యాలీలో విషాదం
- రెండు రోజుల్లో రెండో ప్రమాదం.
- బలూచిస్థాన్ ఘటన మరువక ముందే.. మరో హెలికాప్టర్ కూలిపోవడంపై ఆందోళన
- ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించిన సైన్యం..
- మృతుల కుటుంబాలకు ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ సంతాపం
- అశాంతిలో పాక్ ఆక్రమిత కాశ్మీర్.. ఓవైపు సరిహద్దు దాడులు, మరోవైపు ఘర్షణలు

3

పాకిస్తాన్ బలూచిస్తాన్‌లో జరిగిన భద్రతా దళాలపై ఉగ్రదాడుల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సైనికులను తరలిస్తున్న హెలికాప్టర్ కూలిపోవడంతో పాటు జరిగిన దాడుల్లో సుమారు 20 మంది సైనికులు మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది, ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు..





## జనసేన పుట్టిందే తెలంగాణ
# గడ్డమిద


- అక్కడకు రావద్దనడానికి 'తెలంగాణ' ఎవరి జాగీరు కాదు!
- ఉత్తర, దక్షిణాది విభేదాలు దేశానికే ప్రమాదకరం: పవన్ కల్యాణ్ హెచ్చరిక
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు!
- పదేళ్ల 'బీఆర్ఎస్' పాలనలో ఎప్పుడూ ఇలాంటి వ్యాఖ్యలు వినలేదు
- నా ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను
- అర్థం, హేతుబద్ధత ఉన్న నాయకత్వాన్నే యువత కోరుకుంటోంది
- దేశంలో ఎక్కడైనా తిరిగే హక్కు నాకుంది.. అందుకే ఆ పదం వాడా!

న్యూఢిల్లీ :-10జూన్ (మహాప్రభ )
జనసేన పార్టీ పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారని.. కేడర్ ఉందని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ వేదికగా నేషనల్ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. తెలంగాణలో లక్షన్నర మంది సభ్యత్వం జనసేనకు ఉందని ప్రస్తావించారు. వాళ్లు ఉత్సాహంగా ఉన్నప్పుడు.. వారి కోసం పనిచేయొద్దా? అని ప్రశ్నించారు. కర్ణాటక, తమిళనాడులో ఉన్నవారి కోసం ఏమైనా చేయాలి కదా అని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర విభజనకు కాదని..

-మిగతా 3 లో

## అఫ్ఘాన్‌పై పాక్
# వైమానిక దాడి

- నిద్రలోనే 11 మంది చిన్నారుల మృతి



3లో

## టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా
# ఫ్యూచర్ సిటీ

### ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడతారు



### ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

- అభివృద్ధిని అడ్డుకోవడమే బిజెపి, బిఆర్ఎస్ పని
- కడుపులో విషం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు
- నాలాల కబ్జాలతో హైదరాబాద్ మునిగి పోతోంది
- కబ్జాదారుల కోరలు పీకేందుకే హైడ్రా ఏర్పాటు
- బతుకమ్మకుంటను ఎడ్లకు రాసిచ్చిన కెసిఆర్
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను ప్రారంభించిన సిఎం రేవంత్

3లో

తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫ్యూచర్ సిటీకి ప్రతిబింబంగా నిలవనున్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.




# పశ్చిమాసియాలో కల్లోలం

- హర్మూజ్ వద్ద ఇరాన్ లక్ష్యాలపై అమెరికా విరుచుకుపాటు
- గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై టెహ్రాన్ క్షిపణుల వర్షం
- కాల్పుల విరమణ తర్వాత మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు
- అపాచీ హెలికాప్టర్ కూల్చివేతకు ప్రతీకార చర్యలు
- ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలపై అమెరికా దాడులు
- జోర్డాన్, కువైట్, బహ్రేన్‌ల్లో అమెరికా స్థావరాలే లక్ష్యం
- హర్మూజ్ పరిసరాల్లో నాలుగు గంటలపాటు వైమానిక దాడులు
- మరోసారి దాడి చేస్తే తీవ్ర పరిణామాలే: ఐఆర్‌జీసీ హెచ్చరిక
- సంయమనం పాటించాలని ఇరు దేశాలకు రష్యా, చైనా విజ్ఞప్తి

టెహ్రాన్/వాషింగ్టన్ 10జూన్ (మహాప్రభ )
దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియా అట్టుడికిపోతోంది. కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, ఆరోపణలు-ప్రత్యారోపణలు చేసుకుంటూ అమెరికా, ఇరాన్ పరస్పర దాడులకు దిగుతున్నాయి. హర్మూజ్ జలసంధి పరిసరాలలోని ఇరాన్ లక్ష్యాలపై అమెరికా జరిపిన దాడులకు ప్రతిగా జోర్డాన్, కువైట్, బహ్రేన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డులు బుధవారం క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించారు. ఏప్రిల్‌లో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఘర్షణలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి. హర్మూజ్ సమీపంలో అమెరికా అపాచీ హెలికాప్టర్‌ను ఇరాన్ మంగళవారం కూల్చివేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులు జరపాలని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సేనలను ఆదేశించారు.

-మిగతా 3 లో



# తెలంగాణలో వానలే వానలు

- దూసుకొస్తున్న ఈదురుగాలులు
- ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు..
- రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు
- వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలు

హైదరాబాద్ :-10జూన్ (మహాప్రభ )
గత నాలుగు రోజుల నుంచి వానలు పడుతున్నాయి. ఇక రెండు రోజుల క్రితం అయితే భారీగా వర్షాలు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలిక పాటి నుంచి భారీ వర్షాలు పడున్నాయి. మరి, వాతావరణ శాఖ అధికారులు ఎలాంటి హెచ్చరికలు జారీ చేశారో ఇక్కడ చూద్దాం.. గత నాలుగు రోజుల నుంచి వానలు పడుతున్నాయి. ఇక రెండు రోజుల క్రితం అయితే భారీగా వర్షాలు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో -మిగతా 3 లో



# ఎన్డీయే పాలనకు 12 ఏళ్లు పూర్తి

- కాంగ్రెస్‌ను అధికారానికి దూరంగా ఉంచడమే అసలైన విజయం
- 2014 తర్వాత స్థిరత్వం, అభివృద్ధి సాధించామని వ్యాఖ్య
- ఎన్డీయే ప్రత్యేక సమావేశంలో మోదీ కీలక ప్రసంగం

హైదరాబాద్ :-10జూన్ (మహాప్రభ )
కాంగ్రెస్ పాలనలో దేశం నిరాశలోకి కూరుకుపోయిందని ప్రధాని మోదీ విమర్శించారు. 12 ఏళ్ల కాంగ్రెస్‌ను అధికారానికి దూరంగా ఉంచగలగడమే ఎన్‌డీయే అసలైన విజయమని ప్రధాని అన్నారు. ఎన్‌డీయే అధికారం చేపట్టి 12 ఏళ్లు పూర్తవడంతోపాటు మోదీ ప్రధానిగా అత్యధిక రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్‌డీయే పక్షాలతో న్యూఢిల్లీలోని

-మిగతా 3 లో

కాంగ్రెస్ పాలనలో దేశం నిరాశలోకి వెళ్లిందన్న ప్రధాని

# అభివృద్ధిపై బీఆర్ఎస్ విషం

### -ఓటమి భయంతోనే 'ఫ్యూచర్ సిటీ' కుట్రలు

- తెలంగాణ బాగుపడటం బీఆర్ఎస్ నాయకులకు ఇష్టం లేదు
- ప్రపంచ దేశాలతో పోటీపడేలా మన ప్రణాళికలు
- ఫ్యూచర్ సిటీ అథారిటీ భవన ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




హైదరాబాద్ :-10జూన్ (మహాప్రభ )
"ఓటమి చెంది, నిరాశ నిస్పృహలను గురి, ఏదో కోల్పోయామనే భావంతో ఉన్న నాటి టిఆర్ఎస్ నాయకత్వం నేడు రాష్ట్ర అభివృద్ధిపై విషం చిమ్ముతోంది" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు లిఫ్ట్‌స్టైల్ లో ధ్వజమెత్తారు. కోరి కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, సమర్థ్యం" అని తెలంగాణ ప్రజానీకి ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచంతో పోటీ పడటం ఇష్టం -మిగతా 3 లో



# తెలంగాణ కేసు ఎఫెక్ట్..

- మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు
- హైదరాబాద్ కోర్టు కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని ఆరోపణలు
- దీనిని ప్రజాస్వామ్య హత్యగా అభివర్ణించిన కాంగ్రెస్ పార్టీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి
నామినేషన్ రద్దుతో ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక లైంగిక వేధింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని మీనాక్షి నాటరాజన్ ప్రైవేట్ కంప్లైంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఆమె దాఖలు చేసిన నామినేషన్ మంగళవారం తిరస్కరణకు గురైంది. హైదరాబాద్‌లోని ఒక కోర్టులో తనపై నమోదైన ప్రైవేట్ ఫిర్యాదు వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించలేదని అభ్యంతరాల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి ఈ నిర్ణయం తీసుకున్నారు. 2025లో హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ మాజీ మహిళా కార్పొరేటర్ ఒకరు మీనాక్షి నటరాజన్‌పై ప్రైవేట్ ఫిర్యాదు దాఖలు చేశారు. తను వేధించిన అతడిపై 2022, మే నెల 7న పంజాగుట్ట, 2023 జూన్ 28న బెంగళూరులోని కబ్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని ఫిర్యాదుదారు వెల్లడించారు.

-మిగతా 3 లో



# 2027 వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ

- జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాల పూర్తి
- సెప్టెంబర్ 2026 నాటికి పునరుద్ధరణ డిజైన్ సిద్ధం
- నవంబర్-డిసెంబర్లో పునరుద్ధరణ పనుల ప్రారంభం
- రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: -10జూన్ (మహాప్రభ )
మేడిగడ్డ బ్యారేజ్‌తో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను అత్యంత శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి 2027 వేసవి నాటికి పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (జిపి ఆర్) సర్వేలు మరియు పునరుద్ధరణ ప్రణాళికల పురోగతిని బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం ఆయన మేడిగడ్డ లో మీడియాతో

-మిగతా 3 లో

# ఇద్దరు భారత జవాన్‌లు దుర్మరణం..!

## ప్రమాదవశాత్తు పేలిన గ్రెనేడ్..



**న్యూఢిల్లీ -10జూన్ (మహాప్రభ )**
ప్రమాదవశాత్తు గ్రెనేడ్ పేలిన ఘటనలో ఇద్దరు భారత జవాన్లు దుర్మరణం పాలయ్యారు. జమ్మూ కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా ఉరి సెక్టార్లోగల కమాల్‌కోట్ సైనిక శిబిరంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అధికారిక వర్గాల కథనం ప్రకారం.. శిబిరంలోని సైనికులు ఆయుధ పరికరాలను ఒకరి నుంచి మరొకరికి అప్పగిస్తున్న సమయంలో గ్రెనేడ్ అకస్మాత్తుగా పేలింది. ఈ పేలుడు ధాటికి ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే సైన్యానికి చెందిన 92 బేస్ ఆసుపత్రికి తరలించినప్పటికీ, వారు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటన పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిందని, ఇందులో ఉగ్రవాదుల ప్రమేయం కానీ, ఇతర బాహ్య శక్తుల పాత్రకానీ లేదని రక్షణ శాఖ వర్గాలు స్పష్టంచేశాయి. ఈ దురదృష్టకర సంఘటనపై సైన్యం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సాధారణంగా ఇలాంటి ఘటనలు అత్యంత అరుదుగా జరుగుతాయని, ఆయుధాల వినియోగంలో అప్రమత్తత ఎంతటి కీలకమో ఈ ఉదంతం గుర్తుచేస్తోందని అధికారులు పేర్కొన్నారు. మృతి చెందిన సైనికుల కుటుంబాలకు ఆర్మీ ఉన్నతాధికారులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నిబంధనల ప్రకారం బాధిత కుటుంబాలకు అందాల్సిన అన్ని రకాల ఆర్థిక సాయాన్ని, ఇతర ప్రయోజనాలను సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రక్షణ శాఖ అధికారులు హామీ ఇచ్చారు.

# ఆఫ్ఘనిస్తాన్‌పై పాక్ వైమానిక దాడులు..

## - 13 మంది మృతి



**కాబూల్ -10జూన్ (మహాప్రభ )**
పాకిస్థాన్ బుధవారం చేపట్టిన దాడుల్లో సుమారు 13 మంది మృతిచెందినట్లు ఆఫ్ఘనిస్తాన్ ప్రకటించింది. ఆ దాడిలో మరో 14 మంది గాయపడినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఆఫ్ఘనిస్తాన్‌లోని ఖోస్త్, కునార్, పక్తికా ప్రావిన్సులను టార్గెట్ చేసినట్లు తాలిబన్ చీఫ్ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. ఈ దాడుల్లో 11 మంది చిన్నారులు, ఓ మహిళ, ఓ వృద్ధుడు చనిపోయినట్లు చెప్పారు. ఈ దాడుల గురించి పాకిస్థాన్ ఎటువంటి ప్రకటన చేయలేదు.గత ఫిబ్రవరి నుంచి పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య తీవ్ర ఫైటింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ పోరులో వందల సంఖ్యలో జనం మృతిచెందారు. పాక్ జరిపిన వైమానిక దాడులకు కౌంటర్‌గా ఆఫ్ఘనిస్తాన్ సీమాంతర అటాక్ చేసింది. పాకిస్థాన్‌లో జరుగుతున్న ఉగ్రదాడులకు కారణమైన ఉగ్రవాదులను ఆఫ్ఘనిస్తాన్ పెంచి పోషిస్తున్నట్లు పాక్ ఆరోపిస్తున్నది. పాకిస్థానీ తాలిబన్ అలియాస్ తెహ్రీక్ ఈ తాలిబన్ పాకిస్తాన్ వ్యవస్థ దాడులు చేస్తున్నట్లు పాక్ పేర్కొన్నది. ఆఫ్ఘన్ తాలిబన్‌తో ఆ సంస్థకు లింకు ఉన్నట్లు పాక్ ఆరోపిస్తున్నది. కానీ కాబూల్ మాత్రం ఆ ఆరోపణలను కొట్టిపారేసింది.

# కేంద్ర ప్రభుత్వానికి కాక్రోచ్ పార్టీ అల్టిమేటం

**పూణె -10జూన్ (మహాప్రభ )**




కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుంటే దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. బుధవారం సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పూణెలో మీడియాతో మాట్లాడారు. పరీక్షల నిర్వహణలో పదేపదే జరుగుతున్న అక్రమాలు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు. తమ కలలను నాశనం చేసే సమస్యలపై ఇకపై మౌనంగా ఉండేందుకు యువత సిద్ధంగా లేదని అన్నారు. ఒక విషయం ఇప్పుడు స్పష్టమైందని, ఈ దేశ యువత ఇకపై భయపడరు, వెనక్కి తగ్గరని స్పష్టం చేశారు. నీట్ పరీక్షకు సంబంధించిన సమస్యల కారణంగా పలువురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్, సిబిఎస్ఇ, సియుఇటి పరీక్షలకు సంబంధించిన సమస్యలతో కోటి మందికి పైగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ పరిస్థితి ఎవరు బాధ్యత వహిస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. జూన్ 13 నాటికి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుంటే, జూన్ 20న దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. రాజీనామా సమర్పించకపోతే దేశవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభిస్తామని అన్నారు. ఇది పూణె నుండి ప్రారంభమవుతుందని, గురువారం సాయంత్రం 4.00 గంటలకు శాంతియుతంగా నిరసన చేపడతామని అన్నారు. ఆ తర్వాత లక్నో, అమృత్ సర్, జైపూర్, బెంగాల్ లో కూడా నిరసనలు చేపడతామని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగిన ప్రధాని మోడీ .. కచ్చితంగా విద్యామంత్రి రాజీనామాను సాధించగలరని ఎద్దేవా చేశారు.

# జపాన్ బాటలోనే నేపాల్..

# భారత మామిడి దిగుమతిపై నిషేధం..!

**న్యూఢిల్లీ -10జూన్ (మహాప్రభ )**
భారత మామిడి రైతుల కు మరో చేదువార్త వచ్చింది. జపాన్ బాటలోనే నేపాల్ కూడా నడిచింది. భారత మమాడి పండ్ల దిగుమతులపై ఇప్పటికే జపాన్ నిషేధం విధించగా.. ఇప్పుడు నేపాల్ కూడా నిషేధం విధించింది. అధిక స్థాయిలో రసాయన పురుగు మందులు ఉన్నాయనే ఆరోపణలపై భారత మామిడిని నేపాల్ నిషేధించింది. అధిక స్థాయిలో పురుగుమందులు ఉన్న భారత మామిడి పండ్ల దిగుమతిని నిషేధిస్తున్నట్లు బాలెన్ షా ప్రభుత్వం ప్రకటించింది.నేపాల్ భారతదేశానికి అతిపెద్ద మార్కెట్లలో ఒకటి కానప్పటికీ.. ఈ ఆంక్షలు అల్ఫోన్సో, దశేరి, చౌసా, కేసర్, లంగ్రా , బంగనపల్లి వంటి అత్యుత్తమ భారతీయ రకాల ఎగుమతులపై ప్రభావం ఉంటుందని మార్కెట్ నిపుణులు



చెబుతున్నారు. మరోవైపు రసాయన పురుగు మందుల ఆనవాళ్లు ఉండటం భారతదేశపు పండ్ల ఉత్పత్తి విధానంపై సందేహాలను రేకెత్తిస్తోంది. నేపాల్ కూడా పరిమితంగా మామిడి పండ్లను ఉత్పత్తి చేస్తుంది. అయితే స్థానిక డిమాండ్‌ను తీర్చడానికి దేశీయ ఉత్పత్తి సరిపోవడం లేదు. మే మధ్య నుంచి జూలై మధ్య వరకు ఇవి అందుబాటులో ఉంటాయి. మధేష్ ప్రావిన్స్‌లోని సిరహా, సప్తరి , ధనుషా జిల్లాలు దేశంలో ప్రధాన మామిడి ఉత్పత్తి కేంద్రాలు. భారతీయ మామిడి పండ్లపై విధించిన ఈ ఆంక్షలు దేశీయ పండ్ల రకాలకు ప్రయోజనం చేకూరుస్తాయని నేపాల్ అధికారులు అంటున్నారు. భారతదేశం ఏటా 24 మిలియన్ మెట్రిక్ టన్నుల మామిడి పండ్లను ఉత్పత్తి చేస్తుంది. అందులో సుమారు 32 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఎగుమతి చేస్తుండగా.. మిగిలినవి దేశీయంగా వినియోగమవుతున్నాయి.

# ఒమన్ తీరంలో నౌకపై అమెరికా దాడి..

-ముగ్గురు భారతీయులు గల్లంతు.
- అమెరికా రాయబారికి సమన్లు

**న్యూఢిల్లీ -10జూన్ (మహాప్రభ )**
హార్ముజ్ జలసంధి వద్ద బుధవారం ఒమన్ తీరంలోని ఒక వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేసింది. ఈ నౌకలో 24 మంది భారతీయులు ఉండగా, సహాయక సిబ్బంది వీరిలోంచి 21 మందిని రక్షించారు. మరో ముగ్గురు భారతీయులు గల్లంతయ్యారు. అయితే, ఈ ఘటనపై ఇండియా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండియాలోని అమెరికా రాయబారికి ప్రభుత్వం సమన్లు జారీ చేసింది. ఒమన్ తీరంలో భారతీయులున్న నౌకపై దాడి చేయడాన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది.కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి (అమెరికాకు) నాగరాజు నాయుడు.. ఢిల్లీలోని అమెరికా రాయబారి



జేసన్ మీక్స్‌కు సమన్లు జారీ చేశారు. హార్ముజ్ జలసంధి వద్ద, ఒమన్ తీరంలో సెట్టెబెల్లే అనే వాణిజ్య నౌకపై బుధవారం ఉదయం అమెరికా దాడి చేసింది. ఇందులో 24 మంది భారతీయులున్నారు. రెస్క్యూ బృందాలు ఈ నౌకలోని 21 మందిని రక్షించగా, మరో ముగ్గురు భారతీయులు గల్లంతయ్యారు. ఈ అంశంపై ఒమన్ రాయబార కార్యాలయంతో కలిసి పని చేస్తున్నామని భారత విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. ఒమన్ అధికారులతో కలిసి రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు తెలిపింది. "ఒమన్ తీరంలో భారతీయులున్న నౌకపై దాడిని ఖండిస్తున్నాం. ఈ దాడిలో 21 మంది భారతీయుల్ని రక్షించగా, మిగిలిన ముగ్గురి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఒమన్ అధికారులతో కలిసి, సమన్వయంతో పని చేస్తున్నాం. హార్ముజ్ మార్గంలో ఇలా నిరంతరం నౌకలపై దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో శాశ్వతమైన శాంతి నెలకొనేందుకు తగిన పరిష్కారం కోసం జరుగుతున్న చర్చలకు త్వరగా ముగింపు పలకాలి. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా స్వేచ్ఛాయుత వాణిజ్యాన్ని పునరుద్ధరించాలి" అని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. ఈ దాడిని అమెరికా కూడా అంగీకరించింది. అమెరికా యుద్ధ విమానం నుంచి దాడి చేయడంతో నౌక ఇంజిన్ దెబ్బతింది. అమెరికా దళాలు చేసిన సూచనను నౌకలోని సిబ్బంది పాటించకపోవడంతోనే ఈ దాడి చేశామని అమెరికా తెలిపింది.

# పశ్చిమబెంగాల్‌లో మంత్రులకు శాఖల కేటాయింపు..

## -ఆమెకు గృహనిర్మాణ శాఖ..!

**న్యూఢిల్లీ -10జూన్ (మహాప్రభ )**
: పశ్చిమబెంగాల్ లో మంత్రులకు శాఖల కేటాయించారు. సీఎం సువేందు అధికారి హోంశాఖను తన వద్దే ఉంచుకున్నారు. గతంలో ఇళ్లల్లో పనిచేస్తూ జీవనం గడిపి, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవి దక్కించుకున్న కలితా మాఝీ కి గృహనిర్మాణ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. బెంగాల్ ఎన్నికల్లో తూర్పు వర్ధమాన్ జిల్లా ఔస్‌గ్రామ్ నియోజకవర్గం నుంచి కలితా టీఎంసీ అభ్యర్థిపై 12,535 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మరోవైపు జర్నలిస్ట్ నుంచి



రాజకీయ నాయకుడిగా మారిన స్వపన్ దాస్‌గుప్తాకు ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు కట్టబెట్టారు.ఇక మిగతావాళ్లలో తపస్ రాయ్‌కి పరిశ్రమలు, వాణిజ్య శాఖలు అప్పగించారు. దిలీప్ ఘోష్‌కు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలను కట్టబెట్టారు. ఇక సీనియర్ నాయకురాలు అగ్నిమిత్ర పాల్‌కు పట్టణాభివృద్ధి, పురపాలక వ్యవహారాల శాఖల బాధ్యతలు అప్పజెప్పారు. డాక్టర్ శరద్వత్ ముఖర్జీకి ఆరోగ్య శాఖ కేటాయించారు. జగన్నాథ్ ఛటోపాధ్యాయకు ఉన్నత విద్యాశాఖ. దూద్ కుమార్ మండల్‌కు వ్యవసాయ శాఖ బాధ్యతలు అప్పగించారు. దీపక్ బర్మన్‌కు పాఠశాల విద్యాశాఖ బాధ్యతలు కట్టబెట్టారు. శంకర్ ఘోష్‌కు పర్యాటక, పార్లమెంటరీ వ్యవహారాల శాఖలు అప్పగించారు. అర్జున్ సింగ్‌కు కార్మిక శాఖ, రవాణా శాఖలను కట్టబెట్టారు. ఇంద్రనీల్ ఖాన్‌కు క్రీడలు, యువజన, వినియోగదారుల వ్యవహారాల శాఖలను కేటాయించారు. మాలతీ రావరాయ్‌కి మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ బాధ్యతలు అప్పగించారు.

# ఆయన మైలురాయి దాటారేమో..

# కానీ దేశానికి పెద్ద సమస్యగా మారారు

**న్యూఢిల్లీ -10జూన్ (మహాప్రభ )**
ఎన్డీయే అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు పూర్తయ్యింది. ఈ పన్నెండేళ్లు ప్రభుత్వానికి ప్రధాని మోదీ యే నేతృత్వం వహించారు. దాంతో దేశంలో వరుసగా పన్నెండేళ్లు ప్రధానిగా కొనసాగిన ఏకైక నేతగా ఆయన రికార్డు సృష్టించారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును ఆయన అధిగమించారు. అయితే దీనిపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ మోదీపై విమర్శలు గుప్పించింది. ఆయన స్వయంప్రకటిత మైలురాయిని దాటారేమోగానీ, దేశానికి పెద్ద సమస్యగా పరిణమించారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శించారు.ప్రధాని మోదీ దేశంలో ప్రభుత్వానికి కాకుండా ప్రజాస్వామ్య హత్యకు సారథ్యం వహిస్తున్నారని జైరామ్ రమేశ్ మండిపడ్డారు. 1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ఒక అద్భుతమైన మంత్రివర్గానికి అధ్యక్షత వహించి భారత ప్రధాని అయ్యారని జైరామ్ రమేశ్



చెప్పారు. ప్రపంచంలోనే అరుదైన ఆ మంత్రివర్గం పాలనలో ఐదేళ్లలోనే ఆధునిక భారతం ఆవిర్భవించిందన్నారు. 560కి పైగా రాచరిక రాష్ట్రాలను శాంతియుతంగా భారత యూనియన్‌లో విలీనం చేశారని, భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని అన్నారు. దేశంలోని జమీందారీ వ్యవస్థ రద్దు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు, నీటిపారుదల ప్రాజెక్ట్‌లు వంటి నిర్ణయాలతో దేశం ప్రపంచ వ్యవహారాల్లో ఒక శక్తిగా ఆవిర్భవించిందని తెలిపారు. 1947 నుంచి 52 మధ్య నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు దేశం నెలకొల్పిన రికార్డులను మోదీ చరిత్ర నుంచి చెరిపేయాలని చూస్తున్నారని జైరామ్ రమేశ్ ఆరోపించారు. 1952, 1957, 1962 ఎన్నికల్లో నెహ్రూ భారీ మెజారిటీతో విజయం సాధించగా.. 2024లో మోదీకి కనీస మెజారిటీ కూడా రాలేదని ఎద్దేవాచేశారు. ప్రధాని కావడానికి ఎన్డీఏ నేతలకు తాయిళాలు ఇచ్చి మద్దతు కూడగట్టుకోవాల్సి వచ్చిందన్నారు. మోదీ పరిపాలనలో స్వతంత్ర ఎన్నికల సంఘం, పవిత్రమైన ఓటర్ల జాబితా వంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ముప్పులో పడ్డాయన్నారు. పేపర్ లీక్‌ల కుంభకోణాలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ఎన్నో ప్రభుత్వ ఆస్తులను కొందరు ధనవంతుల పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలు ఇతర వెనుకబడిన తరగతులకు కల్పించిన రిజర్వేషన్లను బలహీనపరుస్తున్నారని విమర్శించారు.

# దక్షిణాఫ్రికాలో దుండగులు కాల్పులు : 12 మంది మృతి

**జోహెన్నెస్‌బర్గ్ : -10జూన్ (మహాప్రభ )**
దక్షిణాఫ్రికాలో హత్యలు జరగడం సర్వసాధారణం. అక్కడ రోజుకు 60 హత్యలు జరుగుతాయి. అందుకే ప్రపంచంలో అత్యధిక మరణాల రేటు ఉన్న దేశంగా దక్షిణాఫ్రికా నిలిచింది. తాజాగా మంగళవారం సాయంత్రం గుడిసెలు వేసుకుని నివశిస్తున్న వారిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటన జోహెన్నెస్‌బర్గ్‌కు తూర్పున ఉన్న క్లీవ్‌ల్యాండ్‌లో జరిగింది. అనుమానితులు తెల్లటి టయోటా క్వాంటమ్‌లో వచ్చి అకస్మాత్తుగా గుడిసెల్లో



ఉండేవారిపై తుపాకులతో కాల్పులు జరిపి పరారయ్యారు. ఈ ఘటనలో 12 మంది మృతి చెందారు. 9 మంది గాయాలపాలయ్యారు. గాయపడిన వారికి అధికారులు ఆసుప్రతిలో చికిత్సనందిస్తున్నారు. అయితే ఈ దుండగులు ఈ కాల్పులు జరగడానికి గల కారణం తెలియరాలేదని పోలీసులు అభిప్రాయపడ్డారు. పరారైన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తు ప్రారంభించారు. కాగా, జోహెన్నెస్‌బర్గ్ దాని పరిసర ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ ముఠాలు ఉన్నట్లు తెలుస్తోంది. క్లీవ్‌ల్యాండ్‌లో కూడా అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతాయి. బహుశా ఈ ముఠాలే సొంతంగా ఇళ్లులేని నివాసితులపై కాల్పులు జరిపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# పశ్చిమాసియాలో కల్లోలం

దమొదటి తరువాయి

దీంతో అమెరికా సేనలు హర్మ్యూజ్ పరిసరాలలోని ఇరాన్ లక్ష్యాలపై దాడులు జరిపాయి. అలాగే ఇరాన్ చర్చల విషయంలో ఆలస్యం చేసిందని, అందుకు భారీ మూల్యం చెల్లించుకుంటుందని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్ట్ చేశారు. అయితే యుద్ధ పరిస్థితుల్లో సంయమనం పాటించాలని రష్యా ఇరు దేశాలను కోరింది. అలాగే పశ్చిమ ఆసియాలోని సంఘర్షణపై తాము "తీవ్ర ఆందోళన" వ్యక్తం చేస్తున్నామని, ఉద్రిక్తతలను పెంచవద్దని చైనా ఇరు పక్షాలకు విజ్ఞప్తి చేసింది.

ఏం జరిగింది? అమెరికా ప్రతీకారం బలంగా, శక్తివంతంగా ఉంటుందని దాడులకు ముందు ట్రంప్ మీడియాకు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు, గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్లు, నిఘా రాడార్ ప్రదేశాలపై తాజాగా దాడులు చేశామని అమెరికా సైన్యం ప్రకటించింది. ఈ దాడులు నాలుగు గంటల పాటు కొనసాగాయి. దాదాపు 20 ఇరాన్ లక్ష్యాలపై దాడులు జరిగాయని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. హర్మ్యూజ్ పరిసరాలలోని మూడు వ్యూహాత్మక ప్రదేశాలలో పేలుడు శబ్దాలు వినిపించాయి. రెండు నీటి రిజర్వాయర్లపై కూడా అమెరికా దాడి చేసిందని, దీంతో ఆ ప్రాంతంలో ఇరవై వేల మందికి నీటి సరఫరా నిలిచిపోయిందని ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ తెలిపింది. ఈ రిజర్వాయర్ల నుంచి కొహెస్టాక్ పట్టణానికి, దాని పరిసరాలలోని పది గ్రామాలకు తాగు నీరు సరఫరా అవుతోంది. అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ అధికారులు అత్యవసర చర్యలు చేపట్టి ప్రత్యామ్నాయ మార్గాలలో నీటి సరఫరా చేస్తున్నారు. కాగా ఖెష్మ్ దీవి పైన, హర్మ్యూజ్‌లోని ఓడరేవు నగరమైన సిరిక్ పైన అమెరికా దాడులు చేసిందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) తెలియజేసింది. అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించామని చెప్పింది. ఎఫ్-35 ఫైటర్ జెట్ హ్యాంగర్లు సహా దూర శ్రేణి క్షిపణులతో జోర్డాన్‌లో అమెరికాకు చెందిన అల్-అజ్రఖ్ స్థావరంలోని నాలుగు ప్రదేశాలు, కమాండ్ కంట్రోల్ కేంద్రంపై రివల్యూషనరీ గార్డులు దాడులు చేశారు. అమెరికా మరోసారి దాడులకు దిగితే తమ స్పందన నిర్ణయాత్మకంగా ఉంటుందని హెచ్చరించారు.

# తెలంగాణలో వానలే వానలు

దమొదటి తరువాయి

రానున్న మూడు రోజుల పాటు తేలిక పాటి నుంచి భారీ వర్షాలు పడున్నాయి. మరి, వాతావరణ శాఖ అధికారులు ఎలాంటి హెచ్చరికలు జారీ చేసింది

నైరుతి రుతుపవనాలు రాబోయే మూడు, నాలుగు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలోని మరికొన్ని భాగాలు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని మిగిలిన భాగాలు, నైరుతి బంగాళాఖాతం, పశ్చిమ-మధ్య, వాయువ్య బంగాళాఖాతంలోని మరికొన్ని భాగాలు, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార్ఖండ్, ఒడిశాల్లోని కొన్ని ప్రాంతాల్లోకి మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.

నిన్న ఉత్తర కర్ణాటక అంతర్గత ప్రాంతాలు, దాని పరిసరాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం, మధ్య బంగాళాఖాతం నుండి తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతర్గత కర్ణాటక మీదుగా తీరప్రాంత కర్ణాటక వరకు సగటు సముద్ర మట్టానికి 3.1, 5.8 కిలోమీటర్ల మధ్య విస్తరించి ఉన్న ద్రోణితో విలీనమైంది. తూర్పు ఉత్తరప్రదేశ్ పై ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా విదర్భ వరకు ఒక ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడి ఉంది. రాగల 3 రోజుల పాటు వాతావరణంలో భారీ మార్పులు రానున్నాయి. ఈరోజు,రేపు , ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రానున్న మూడు రోజులలో పెద్దగా మార్పు లేదు.

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఈరోజు, రేపు ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు మరియు 40 నుండి 50 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# ఎన్డీయే పాలనకు 12 ఏళ్లు పూర్తి

దమొదటి తరువాయి

భారత్ మండపంలో బుధవారం ప్రత్యేక సమావేశం జరిగింది. ప్రధాని మోదీతోపాటు బీజేపీ అగ్రనేతలు, ఎన్డీయే కూటమి నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే పాలన గురించి వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. "ఇన్నేళ్ల రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలున్నాయి. భారత మాతకు అత్యధిక కాలం సేవ చేసే అవకాశం కలగడం దేవుడిచ్చిన వరం. నాక ప్రజలే దేవుళ్లకు ప్రతిరూపాలు. ఈ ప్రేమకు కృతజ్ఞతలు. 2014కు ముందు కొన్ని దశాబ్దాలపాటు దేశంలో అస్థిరత, అశాంతి ఉండేది. కానీ, ఇప్పుడు దేశ ప్రజలు ఒక స్థిరమైన ప్రభుత్వాన్ని, నిర్ణయాత్మక సామర్థ్యాన్ని చూస్తున్నారు. దేశ ప్రజలకు నమస్కరిస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. 12 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు దేశాన్ని దూరంగా ఉంచడమే ఎన్డీయే సాధించిన గొప్ప విజయం. కాంగ్రెస్ తన పాలనలో దేశాన్ని నిరాశ, బలహీన స్థితిలోకి నెట్టింది. దేశం నెమ్మదిగా అభివృద్ధి చెందుతుందని, వేగంగా అభివృద్ధి చెందడం కాదని ప్రజలు నమ్మేవారు. దేశం నెమ్మదిగా అభివృద్ధి చెందడాన్ని కాంగ్రెస్ నేతలు హిందూ అభివృద్ధి రేటుగా చెప్పేవారు. పని కాంగ్రెస్‌దే.. బాధ్యత కాంగ్రెస్‌దే.. వైఫల్యం కూడా కాంగ్రెస్‌దే.. కానీ, దీనికి కారణం మాత్రం హిందూ జనాభా అని చెప్పారు" అంటూ మోదీ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దేశం తన పూర్తి శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా పని చేస్తోందన్నారు.

# అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడి

## నిద్రలోనే 11 మంది చిన్నారుల మృతి



న్యూఢిల్లీ,

అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ సైనిక దళాలు జరిపిన దాడుల్లో 11 మంది చిన్నారులు సహా 13 మంది నిద్రలోనే మరణించారని, మరో 14 మంది గాయపడ్డారని కాబుల్‌లోని తాలిబన్ ప్రభుత్వం బుధవారం ఆరోపించింది. ఈ దాడులపై పాకిస్థాన్ నుంచి ఎటువంటి ధృవీకరణ రాలేదు. పాక్ చర్యను దురాక్రమణగా ముజాహిద్ అభివర్ణించింది.

# తెలంగాణ కేసు ఎఫెక్ట్..

దమొదటి తరువాయి

తను వేధించిన నాయకుడిని అరెస్టు చేయాలంటూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద బాధితురాలు నిరసనకు దిగారు. దీంతో ఆరోపణలు ఎదుర్కొన్న నాయకుడి జిల్లా కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అయితే అతడిపై చర్యలు తీసుకోవాలని పార్టీకి అనేకమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలు నాడు ఆరోపించారు. మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్తే అతడిని సస్పెండ్ చేశామని చెప్పారని, కానీ సస్పెన్షన్‌కు సంబంధించిన ధృవపత్రం ఇవ్వలేదని తెలిపారు. ఆ తర్వాత కూడా ఆయన పార్టీలో క్రియాశీలకంగా కనిపించనట్లు బాధితురాలు ఆరోపించారు. ఈ కేసులో మీనాక్షిని నాలుగో ప్రతివాదిగా చేర్చడంతో కోర్టు ఆమెకు నోటీసులు జారీ చేసింది. మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ నామినేషన్ పరిశీలన సందర్భంగా బీజేపీ ఈ అంశాన్ని లేవనెత్తింది. మీనాక్షి నటరాజన్ అఫిడవిట్‌లో కీలక సమాచారాన్ని దాచిపెట్టారని అభ్యంతరం వ్యక్తం చేసింది. బీజేపీ వాదనతో ఏకీభవించిన రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను రద్దు చేశారు. దీంతో బీజేపీ అభ్యర్థులు తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్, మహేశ్ కేవతులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది "ప్రజాస్వామ్య హత్య" అని కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్ వంటి అగ్రనేతలు మండిపడ్డారు. కాగా, బుధవారం మీనాక్షి నటరాజన్ ఎన్నికల సంఘాన్ని కలిసి తన వివరణ ఇచ్చారు. సదరు నోటీసు కేవలం ప్రాథమిక విచారణా అవసరం లేదని ఆమె వాదించారు. ఈ వ్యవహారం ఇరు పార్టీల మధ్య రాజకీయ ఉద్రిక్తలను మరింత పెంచింది.

# కుప్పకూలిన పాక్ ఆర్మీ హెలికాప్టర్

- -20 మంది సైనికులు మృతి?
- -టేకాఫ్ అవుతుండగా సాంకేతిక లోపం.. నీలమ్ వ్యాలీలో విషాదం
- - రెండు రోజుల్లో రెండో ప్రమాదం.
- - బలూచిస్థాన్ ఘటన మరువక ముందే.. మరో హెలికాప్టర్ కూలిపోవడంపై ఆందోళన
- - ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించిన సైన్యం..
- -మృతుల కుటుంబాలకు ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ సంతాపం
- -అశాంతిలో పాక్ ఆక్రమిత కాశ్మీర్.. ఓవైపు సరిహద్దు దాడులు, మరోవైపు ఘర్షణలు



న్యూఢిల్లీ

పాకిస్తాన్ ఆర్మీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. సైనికులతో ప్రయాణిస్తున్న ఎం17 అనే పాక్ ఆర్మీకి చెందిన హెలికాప్టర్ కూలిపోయింది. ఈ ఘటనలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న సైనికులు, సిబ్బంది సహా మొత్తం మంది మరణించారని పాక్ ఆర్మీ ప్రకటించింది. ఈ ప్రమాదంలో ఎవరూ బతికిలేరని తెలిపింది. ఈ ఘటన బుధవారం ఉదయం పాక్ ఆక్రమిత కాశ్మీర్ పరిధిలోని ముజఫ్ఫరాబాద్ సమీపంలోని, నీలమ్ వ్యాలీలో జరిగింది. హెలికాప్టర్ టేకాఫ్ అవుతున్న సమయంలో సాంకేతిక సమస్య కారణంగా కూలిపోయిందని అధికారులు ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చారు. ఈ ఘటన జరిగిన వెంటనే సహాయక బృందాలు ప్రమాద స్థలికి చేరుకున్నాయి. కానీ, అప్పటికే అక్కడ అందరూ మరణించారు. అనంతరం మంటలను సిబ్బంది ఆర్పేశారు. మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని పాకిస్తాన్‌కు చెందిన ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) తెలిపింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో హెలికాప్టర్‌లో 20 మంది సైనికులు, సిబ్బంది ఉన్నారని తెలుస్తోంది. అయితే, దీనిపై పాక్ నుంచి అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. రెండు రోజుల క్రితం పాకిస్తాన్‌కు చెందిన మరో హెలికాప్టర్ కూలిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్‌కు చెందిన ఆర్మీ హెలికాప్టర్ బలూచిస్తాన్‌లో కూలింది. తాజాగా హెలికాప్టర్ కూలిన ఘటనపై పాక్ సైన్యం విచారణ జరుపుతోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అండ్ చీఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. మరోవైపు పాకిస్తాన్.. ఆఫ్ఘనిస్తాన్‌పై దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. పాక్ జరిపిన వైమానిక దాడుల్లో పది మందికిపైగా మరణించారు. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పాక్ ఆర్మీకి, నిరసనకారులకు మధ్య పరస్పర దాడులు జరుగుతున్నాయి. ఈ దాడుల్లో 30 మంది మరణించగా, 200 మందికిపైగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో ఇంకా ఘర్షణలు, ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

# టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ

- -ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడతారు
- -ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- -అభివృద్ధిని అడ్డుకోవడమే బిజెపి, బిఆర్ఎస్ పని
- -కడుపులో విషం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు
- -నాలాల కబ్జాలతో హైదరాబాద్ మునిగి పోతోంది
- -కబ్జాదారుల కోరలు పీకేందుకే హైడ్రా ఏర్పాటు
- -బతుకమ్మకుంటను ఎడ్లకు రాసిచ్చిన కెసిఆర్
- -ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను ప్రారంభించిన సిఎం రేవంత్



హైదరాబాద్,

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారని హెచ్చరించారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ భవనాన్ని ప్రారంభించారు. అలాగే లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. అలాంటి వారికి రాజకీయంగా భవిష్యత్ ఉండదని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్‌ను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధి జరగొద్దని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు, సుభాహు జనంలోకి వచ్చారని సెటైర్లు గుప్పించారు. వీళ్లంతా కలిసి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. కడుపునిండా విషం నింపుకొని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏడ్చేవాళ్లు ఏడవండి.. తాము అభివృద్ధి చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిన్న 2 గంటల వర్షానికే హైదరాబాద్ వరదమయమైందని చెప్పుకొచ్చారు. ఇదేనా మీ పదేళ్ల అభివృద్ధి? అని ప్రశ్నించారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బతుకమ్మ కుంట ఏమైనా ఎడ్ల సుధాకర్ తాత ఆస్తినా అని ప్రశ్నించారు. అంబర్‌పేటలో ఉన్న బతుకమ్మకుంటను ఎడ్ల సుధాకర్‌కు కేసీఆర్ రాసిచ్చారు. ఆనాటి నాయకులు ప్రభుత్వ భూముల్ని ఆక్రమించారు. అందుకే, హైడ్రాతో అక్రమ కట్టడాలను తొలగిస్తున్నాం. చెరువులను పునరుద్ధరిస్తున్నాం. లేక్ ఎకానమీ సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రపంచదేశాలను ఇక్కడికి రప్పించాం. డిసెంబర్‌లోనూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కబ్జాకోరులు బాధపడినా పర్వాలేదు.. తమ ప్రయత్నం ఆగదని తేల్చిచెప్పారు. కబ్జాకోరుల కోరలు పీకుతాం.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. తెలంగాణకు 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం నిలుస్తుందని పేర్కొన్నారు. టోక్యో, సింగపూర్‌తో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీ అని ఉద్ఘాటించారు. ప్రపంచ దేశాలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం మన కోసం మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచానికని అన్నారు. 150 రోజుల్లోనే ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేశామన్నారు. వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీకి ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడం వల్లే ప్రపంచపటంలో ప్రత్యేక స్థానం లభించింది. బంగారం ధర కంటే రంగారెడ్డి భూముల ధరలే ఎక్కువ. ఆనాటి నిజాంలు, కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని అనేకసార్లు విస్తరించారు. హైటెక్‌సిటీ, ఓఆర్ఆర్, జీనోమ్ వ్యాలీని అడ్డుకోవాలని చాలా మంది కుట్రలు చేశారు. నగరాన్ని విస్తరించకపోతే 10లక్షల మంది ఐటీ నిపుణులు రాణించేవారా అని అన్నారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు. ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు. ఇలాగే ప్రవర్తిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదని హెచ్చరించారు.

# జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమిద

దమొదటి తరువాయి

విభజన జరిగిన తీరుకు తాను వ్యతిరేకమని స్పష్టం చేశారు. తెలంగాణలోకి తనను రావొద్దనడం తన ప్రాథమిక హక్కుకి భంగం కలిగించినట్లేనని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఏనాడూ ఇలా మాట్లాడలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయని విమర్శించారు. '13 నెలలుగా నన్ను పర్సనల్‌గా టార్గెట్ చేస్తే.. తెలంగాణ మీ అయ్య జాగీరా అని అనడం తప్పా?' అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇకపోతే ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదని, అలా విభజన రేఖ గీయకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ భావన పెరిగితే దేశానికి ప్రమాదకరమని చెప్పారు. సమస్యలుంటే ఎక్కడైనా వాటిపై మాట్లాడొచ్చన్నారు. సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదని హితవు పలికారు. విభజనవాదం దేశానికి మంచిది కాదు. 570కి పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉంది. నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు. అలా అయితే, రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుంది. రాజకీయాలు మారాలని, ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదని యువత కోరుకుంటోంది. చెప్పే మాటల్లో అర్థం, హేతుబద్ధత ఉండే నాయకులే యువతకు కావాలి. తమ సమస్యలు తెలుసుకొని, పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నా. అక్కడ పోటీ చేయాలని మా పార్టీ నేతలు కోరారు. నేనెప్పుడు, ఎక్కడికి వెళ్లాలో ఇతర వ్యక్తులు చెప్పలేరు. ఈ దేశం నాది.. ఎక్కడికైనా వెళ్లవచ్చనే ఉద్దేశంతోనే జాగీర్ అనే పదం వాడా. రాష్ట్ర విభజనకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు.. చేసిన తీరునే వ్యతిరేకించా'అని పవన్ తెలిపారు. వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఏపీకి కేంద్రం రూ.7,707.21 కోట్లు కేటాయించడంపై పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే మూడో అత్యధిక కేటాయింపును ఏపీ దక్కించుకుందన్నారు. ఉపాధి పనుల్లో పారదర్శకతతో పాటు సమర్థవంతమైన నిర్వహణకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు. కేంద్రం ఇస్తున్న నిధులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయని, ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# అభివృద్ధిపె బీఆర్ఎస్ విషం

దమొదటి తరువాయి

లేని కొందరు కుట్రదారులు రాష్ట్రాన్ని దెబ్బతీస్తున్నారని, వారి కుట్రలను ప్రజలంతా గమనించాలని ఆయన పిలుపునిచ్చారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న డిప్యూటీ సీఎం, అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. తెలంగాణ ప్రపంచ పటంలో అగ్రగామిగా అభివృద్ధి ఏదో దేశంలోని నాలుగు రాష్ట్రాలతో పోటీ పడటానికీ కాదు, జపాన్, కొరియా లాంటి ప్రపంచ దేశాలతో పోటీపడే స్థాయిలో తెలంగాణను నిలబెట్టేందుకు పునాదులు వేస్తున్నాం. ఇలాంటి శుభ సందర్భంలో కొందరు రాజకీయ స్వార్థంతో ఫ్యూచర్ సిటీ రావొద్దని, అభివృద్ధి జరగకూడదని ఇబ్బందిపెడుతున్నారు. ఈ రాష్ట్రం మనది.. మనమంతా చేయి చేయి కలిపి, అడుగులో అడుగు వేసి ముందుకు సాగాలి అని తెలంగాణ ప్రజానీకి ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఈ పరిసర ప్రాంతాల్లో కీలక కాల్యానికి కారణమయ్యే ఫార్మా సిటీని తీసుకువచ్చి, హైదరాబాద్ మహానగరానికి సైతం ప్రమాదంలోకి నెట్టిందని భట్టి విమర్శించారు. తాను కాంగ్రెస్ పక్షాన ఇచ్చిన మాట ప్రకారమే.. నేడు కాలుష్య రహిత గ్రీన్ ఫార్మా, గ్రీన్ ఎనర్జీ వ్యవస్థలను సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. ఈనాడు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ నగరాలు ఎలా విలసిల్లాయో.. రాబోయే రోజుల్లో 'ఫ్యూచర్ సిటీ' యావత్ తెలంగాణ కీర్తి కిరీటంలో మకుటాయమానమైన మణిహారంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక ప్రపంచస్థాయి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని, ఇక్కడి నిరుద్యోగ యువత కోసం 'స్కిల్స్ యూనివర్సిటీ', అంతర్జాతీయ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి స్థానిక రైతు కుటుంబాలకు పెద్ద ఎత్తున ఆదాయ వనరులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ పరిధిలో అడుగుతున్న 'అపూర్వ అభివృద్ధిని చూసి, తమ గ్రామాలు కూడా ఈ అథారిటీలో చేరాలని స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున దరఖాస్తులు ఇస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

# 2027 వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ

దమొదటి తరువాయి

జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాలు పూర్తవుతాయని, అనంతరం సేకరించిన నివేదికలను కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రతకు పంపామని తెలిపారు. వారి సూచనల మేరకు 2027 నాటికి పునరుద్ధరణ డిజైన్లను ఖరారు చేస్తామని చెప్పారు. వర్షాల ముగిసిన వెంటనే 2026 నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ తొలి వారంలో జూన్ చివరి నాటికి బ్యారేజీలను తిరిగి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. హైడ్రాలజికల్ అధ్యయనాలతో పాటు జియోటెక్నికల్ బోర్ హోల్ పరిశోధనలు, సాంకేతిక పరీక్షలను వేగవంతం చేశామని తెలిపారు. ప్రస్తుత మేడిగడ్డ బ్యారేజీలో 90 పరీక్షలు 90 శాతం వరకు పూర్తయ్యాయని, బోర్ హోల్ మరియు జియోటెక్నికల్ పరిశోధనలు 80 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. జూన్ చివరి నాటికి అన్ని పరీక్షలు, పరిశోధనలు పూర్తవుతాయని వెల్లడించారు. భవిష్యత్తులో ఈ తరహా నష్టం పునరావృతం కాకుండా ఉండేందుకు 40 నుండి 80 మీటర్ల లోతు వరకు బోర్ హోల్స్ తప్పి భూగర్భ పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రత, న్యాయ కమిషన్ పలు నిర్ణయాల, డిజైన్, నిర్వహణ లోపాలను గుర్తించాయి" అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 38,000 కోట్ల అంచనా వ్యయంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించిందని గుర్తు చేశారు. 2014 నాటికి దాదాపు మూడోవంతు పనులు పూర్తయ్యాయని చెప్పారు. అదే ప్రాజెక్టును కొనసాగించి ఉంటే 2016-17 నాటికే పూర్తి సుమారు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని పేర్కొన్నారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం రీ-డిజైన్ పేరుతో ప్రాజెక్టు అంచనాలను భారీగా పెంచిందని విమర్శించారు. రూ.38,000 కోట్లతో ప్రారంభమైన ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం లక్ష కోట్ల రూపాయలు దాటిందని, కాగ్ అంచనాల ప్రకారం అది రూ. 1.45 లక్షల కోట్ల వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు. "ఇంత భారీ ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ 2023 డిసెంబర్ 7 తర్వాత మూడు బ్యారేజీలు వినియోగంలో లేకపోవడం అత్యంత దురదృష్టకరమైన పరిణామంగా ఆయన అభివర్ణించారు. గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల తెలంగాణ ప్రజలపై, రాష్ట్ర ఖజానాపై భారీ భారం పడిందని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. పునరుద్ధరణ డిజైన్ కోసం ప్రపంచ ప్రఖ్యాత కన్సల్టెంట్ సంస్థ ఎ ఎమ్ ఐ వై, ఐఐటి బొంబాయితో కలిసి నియమించామని ఆయన తెలిపారు. పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నమూనా అధ్యయనాలు, సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తోందని చెప్పారు.

# సంపాదకీయం

## 370 రద్దుతో ..నెహ్రూ రికార్డును అధిగమించిన మోడీ !



భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే మున్నెన్నడూ చూడని ఒక అరుదైన మైలురాయి ఆవిష్కృతం అయ్యింది. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పేరిట ఏడు దశాబ్దాలుగా చెక్కుచెదరకుండా ఉన్న అత్యధిక కాలం ఎన్నికైన ప్రధాని రికార్డును ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోడీ బద్దలు కొట్టారు. ఇక ప్రధానిగా మోడీ సాధించిన విజయాలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ కూడా భారతదేశ చరిత్ర గతిని తిప్పేవని చెప్పుకోక తప్పదు. ప్రధానంగా నెహ్రూ 370 ఆర్టికల్ పెట్టి కశ్మీర్‌ను ఇండియాకు దూరం చేస్తే..అదే 370ని రద్దు చేయడం ద్వారా ప్రధాని మోడీ చారిత్రక నిర్ణయం తీసుకుని, కాశ్మీర్‌ను భారత్‌లో సంపూర్ణంగా విలీనం చేశారు. అలాగే కాశ్మీర్ ఇప్పుడు సంపూర్ణంగా విలీనం కావడంతో పాటు, అక్కడ వేర్పాటువాద, ఉగ్రవాద మూకలను క్రూకటి వేళ్లతో పెరివేశారు. మోడీ ధృఢ సంకాల్పినికి...చరిత్రాత్మక నిర్ణయానికి ఇది నిదర్శనంగా చూడాలి. పటేల్ తరహాలో దేశంలో ఐక్యత సాధించే యత్నాలను నేటికీ మోడీ కొనసాగించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 2014 మే 26న ప్రమాణ స్వీకారం చేసిన మోడీ.. వరుసగా మూడు సార్లు అధికారంలోకి వచ్చి, సందిగ్ధ రాజకీయ పరిస్థితులను దాటుకుంటూ సగర్వంగా 4,399 రోజులు పూర్తి చేసుకోవడం చిన్న విషయం కాదు. తద్వారా దేశ రాజకీయాల్లో ఒకే ఒక్కడుగా కొత్త చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో భారత రాజకీయాల్లో జూన్ 10, 2026 ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుగా నిలిచిపోనుంది. ఆ రోజుతో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ చరిత్రలోనే అత్యధిక కాలం సేవలు అందించిన నేరుగా ప్రజలు ఎన్నుకున్న ప్రధానిగా సరికొత్త రికార్డు సృష్టించారు. స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న 12 ఏళ్ల 14 రోజుల రికార్డును ప్రధాని మోడీ అధిగమించారు. అంతేగాకుండా అందరికీ దూరంగా,అంటరాని పార్టీగా ఉన్న బిజెపిని ప్రజల్లోకి తీసుకెళ్లిన ఘనత కూడా మోడీదని చెప్పాలి. అందుకు ఆయనకు కుడిభుజంగా పనిచేస్తున్న అమిత్ షా వ్యూహాలను కూడా తక్కువ చేయలేం. ఈ ఇద్దరి జంట దేశంలో భారతీయ జనతాపార్టీ పునాదులను బలోపేతం చేసిందనడంలో సందేహం లేదు. ఇక మోడీ తీసుకున్న నిర్ణయాల్లో మరోటి అయోధ్య సమస్యకు చెక్ పెట్టడం. రావణ కాష్టంలా ఉన్న అయోధ్య సమస్యను సుప్రీం కోర్టు ముందుంచి పరిష్కరించగలగడం చారిత్రాత్మక విజయంగా చూడాలి. కోటానుకోట్ల హిందువుల గుండెల్లో ఇది చిరస్మరణీయ నిర్ణయంగా నిలిచిపోయింది. ట్రిపుల్ తల్లాక్ వంటి అనాగరిక చట్టాలను కూడా రద్దు చేయడం ద్వారా ముస్లిం మహిళలకు అండగా నిలబడ్డారు. ప్రధానంగా ఉమ్మడి పౌరస్మృతి కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తే.. భారత్‌లో విభజన రాజకీయాలకు చెక్ పడనుంది. అలాగే మహిళా బిల్లును గట్టెక్కించే ప్రయత్నంలో ఓ అడుగు పడింది. అంతేకాకుండా అంతర్జాతీయంగా యోగా దినోత్సవాన్ని జూన్ 21న నిర్వహించేలా ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం మోడీ ప్రతిభకు నిదర్శనంగా చూడాలి. అలాగే అనేక దేశాల్లో పర్యటించి భారత్ ప్రతిభను చాటడమే గాకుండా ఆయా దేశాలతో సంబంధ బాధంవ్యాలను బలోపేతం చేయడంలో అద్భుత విజయం సాధించారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రధానిగా జవహార్‌లాల్ నెహ్రూ దేశంపై తనదైన ముద్ర వేశారు. ఆయన కూడా అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. తొలి ప్రధానిగా నెహ్రూపై దేశ పునర్నిర్మాణ బాధ్యత లు పడ్డాయి. అదే స్వతంత్ర భారతాన్ని పటిష్ఠమైన పునాదులతో పదిలంగా నిర్మించడం.. అంతేకాదు పేదరికంలో మగ్గిపోతున్న, శతాబ్దాల బానిసత్వంతో ఆత్మవిశ్వాసం కోల్పోయిన జాతిని సగర్వంగా తలెత్తుకు నిలిపేలా చేయడం. ఇవి మరే ప్రధానికీ ఎప్పుడూ ఎదురుకాని కఠిన సవాళ్లు అనడంలో సందేహం లేదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్ని సమర్థంగా నిభాయించిన నెహ్రూ.. దేశంపై చెరిగిపోలేని ముద్ర వేశారు. అందుకు ఆనాటి ఉప ప్రధాని పటేల్ చేదోడువాదోడుగా నిలిచారు. సంస్థానాలను విలీనం చేసి దేశాన్ని ఐక్యంగా నిలబెట్టారు. అంతకుముందు స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన నెహ్రూ.. ఆ తర్వాత స్వతంత్ర భారత తొలి ప్రధానిగా.. అటు స్వయంత్ర సమరయోధుల ఆశయ సాధనకు, ఇటు దేశ ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ.. పాలన సాగించారనడంలో సందేహం లేదు. అయితే పదవీకాలం ప్రకారం ఇన్నాళ్లుగా చెక్కుచెదరని చారిత్రక రికార్డు నెహ్రూ పేరిట ఉండగా ప్రధాని మోడీ ఇప్పుడు దానిని అధిగమించారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో నెహ్రూ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజాప్రతినిధిగా ఎన్నికై దేశానికి ప్రధాన మంత్రిగా ప్రాతినిథ్యం వహించారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత నుంచి ఇప్పటిదాకా 15 మంది ప్రధాన మంత్రులు గా ప్రాతినిథ్యం వహించారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో బీజేపీ తరఫున నరేంద్రమోడీ సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధానమంత్రిగా అరుదైన రికార్డును కొన్నేళ్ల క్రితమే సొంతం చేసుకున్నారు. ఇప్పుడు నెహ్రూ రికార్డును అధిగమించారు. అలాగే కోట్లాది మంది భారతీయులకు ఆరాధ్యనేతగా ఎదిగారు. ఇది ఆషామాషీ విషయం కాదు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడం మామూలు విషయం కాదు. ఇది దేశ చరిత్రలోనే ఓ అరుదైన మైలురాయిగా నిలిచిపోనుంది. 2014లో ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన నరేంద్రమోడీ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు ఆయనను ప్రజలకు చేరువ చేస్తున్నాయి. 370 రద్దు, ట్రిపుల తలాక్ రద్దు, అయోధ్య, మహిళా బిల్లు వంటివన్నీ మోడీకి జననీరాజనం పట్టేలా చేసినవే. దేశంలో రాష్ట్రప్రభుత్వ అధినేతగా.. దేశాధినేతగా నరేంద్రమోడీది ఎవరికీ సాధ్యంకాని రికార్డు నెలకొల్పారు. గుజరాత్ ముఖ్యమంత్రి గా నరేంద్ర మోడీ దేశానికి రోల్ మోడల్ అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి మంత్రి పదవికి రాజీనామా చేసి దేశానికి ప్రధాన మంత్రి అయ్యారు. సమర్థ నాయకత్వం..సుస్థిర పాలనతో భారత రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించారు. 25 ఏళ్ల రాజకీయ అనుభవంతో ప్రభుత్వ పాలనలో వివిధ రికార్డుల్ని బ్రేక్ చేశారు. సరికొత్త రికార్డులను నెలకొల్పి సంచలన నిర్ణయాలకు కారకులయ్యారు. సాంకేతికం గా చూస్తే నెహ్రూ మొత్తం ప్రధానిగా ఉన్న కాలం మోడీ కంటే కచ్చితంగా ఎక్కువే. కానీ నెహ్రూ మొదటి సారి 1947లో మధ్యంతర ప్రభుత్వానికి ప్రధానిగా ఉన్నారు తప్ప నేరుగా ప్రజల ద్వారా ఎన్నిక కాలేదు.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న డాక్టర్ ఆర్ బి రాములు సీనియర్ జర్నలిస్ట్



**చౌటుప్పల్. జూన్ 10 (మహాప్రభ)**
పుట్టినరోజు వేడుకల సందర్భంగా పాల్గొన్న డాక్టర్ ఆర్ బి రాములు. సందర్భంగా ఊదరి నరేష్ మహేశ్వరి గార్ల కుమారుడు హన్సల్ మహారాజ్ జన్మదిన సందర్భంగా చౌటుప్పల్ మండలంలోని ధర్మోజిగూడెం గ్రామంలో నిర్వహించడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, అలాగే పర్యావరణ పరిరక్షణకై మామిడి, పండ్ల మొక్కలను నాటడం జరిగింది.తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు అందరూ ఆశీర్వదించి నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవనాన్ని కొనసాగించి. మరెన్నో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు ఈ సందర్భంగా కేకును కట్ చేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊదరి వసంత, ఊదరి నందిని, ఊదరి విగ్నేష్ ,గడ్డం పూజ శ్రీ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## గుండ్రెడ్డిపల్లిలో మొక్కలు నాటిన అటవీశాఖ అధికారులు

-పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : అటవీశాఖ అధికారులు

-ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ దోమలపల్లి యాదమ్మ కృష్ణ ముదిరాజు





**తూప్రాన్, జూన్ 10 (మహాప్రభ)**
తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దోమలపల్లి యాదమ్మ కృష్ణ ముదిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు.చెట్లు పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడబడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించవచ్చని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులతో కలిసి "మొక్కలు నాటి వాటిని కాపాడుదాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కొత్త దిశ నిర్దేశించింది

– మంత్రి పొన్నం ప్రభాకర్.



**మెదక్ జిల్లా -10జూన్ (మహాప్రభ )**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 టి జి యస్ ఆర్ టి సి బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ.10,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొన్నారు. మహిళలు ఆదా చేసుకున్న ఈ మొత్తాన్ని కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపారాల కోసం వినియోగిస్తున్నారని మంత్రి వివరించారు. మహిళల చేతిలో మిగిలే ప్రతి రూపాయి కుటుంబ అభివృద్ధికి, సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని మహిళా సమాఖ్యలకు మొత్తం 61 బస్సులు కేటాయించబడినట్లు మంత్రి తెలిపారు. ఇందులో మెదక్ జిల్లాకు 20, సిద్దిపేట జిల్లాకు 23, సంగారెడ్డి జిల్లాకు 25 బస్సులు కేటాయించామని చెప్పారు. దీంతో ఆయా జిల్లాల్లో బస్సుల కొరత తగ్గి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు మహిళా సంఘాలు స్థిరమైన ఆదాయ వనరును పొందనున్నాయని మంత్రి పేర్కొన్నారు.మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా, భాగస్వాములుగా తీర్చిదిద్దడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. మహిళా శక్తి పథకం ఆ దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే విప్లవాత్మక కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా కంఠరెడ్డి తిరుపతి రెడ్డి 58వ జన్మదిన వేడుకలు.



**మెదక్ జిల్లా -10జూన్ (మహాప్రభ )**
మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంఠరెడ్డి తిరుపతి రెడ్డి 58వ జన్మదిన వేడుకలు మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ఏడుపాయల వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని కంఠరెడ్డి.తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి కుటుంబ సభ్యులతో కలిసి ఏడుపాయల దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన కంఠరెడ్డి తిరుపతి రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.అనంతరం జరిగిన జన్మదిన వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు.
ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉంటూ ఎలాంటి హోదా, పదవి లేకుండానే ప్రజల కోసం పనిచేస్తున్నానని తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలు, కార్యకర్తల అండదండలు తనకు ఎంతో బలాన్నిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీర్ ఆశీస్సులు తనకు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని,కెసిఆర్ ను మరోసారి ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజాక్షేత్రంలో నిరంతరం పనిచేస్తానని అన్నారు. అమ్మవారి సాక్షిగా చెబుతున్నానని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే వరకు మెదక్ నియోజకవర్గాన్ని విడిచిపెట్టనని కంఠరెడ్డి తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాసేవే తన లక్ష్యమని, ప్రజల కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మెదక్ నియోజక వర్గం లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## వేరు వేరు ప్రమాదాల్లో ఇద్దరు పిల్లలు, మరో వ్యక్తి మృతి..

-వారి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్





**దేవరకొండ జూన్ 10 ( మహాప్రభ )**
దేవరకొండ మండలం జరుపుల తండా గ్రామానికి చెందిన జరుపుల చంటి – పార్వతి కుమారుడు హర్షవర్ధన్ (12), జరుపుల సేవా – లైలా కుమారుడు బిట్టు (11) ప్రమాదవశాత్తు బావి గుంతలో పడి మృతి చెందడం జరిగింది.మరియు అదే గ్రామానికి చెందిన జరుపుల బోదు మరణించిన సందర్భంగా వారి మృతదేహాలకు నివాళులు ఘటించి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ బాలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

### నూతన పట్టువస్త్రాలంకర మహోత్సవంలో పాల్గొని చిన్నారులను అధిర్వదించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్.



**దేవరకొండ జూన్ 10 ( మహాప్రభ )**
నేరడిగొమ్ము మండలంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన జిల్లా యాదయ్య కుమారులు, కూతురుల నూతన పట్టువస్త్రాలంకర మహోత్సవం లో పాల్గొని చిన్నారులను అధిర్వదించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్.ఈ కార్యక్రమం లో ఎర్ర బిక్షపతి,ఎలిమినేటి వెంకటయ్య, సైదులు,సైదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం ఉపాధి హామీ పనులు బంద్

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు: కంబాలపల్లి ఆనంద్**



**దేవరకొండ జూన్ 10 ( మహాప్రభ )** చందంపేట మండలం: ఫీల్డ్ అసిస్టెంట్ లేడు అనే కారణంతో ఉపాధి హామీ పనులు బంద్ చందంపేట మండలం గాగిళ్ళ పురం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేడని కారణంతో నేటికీ పనులు ప్రారంభించకపోవడం బాధాకరమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ఆరోపించారు.గాగిళ్ళ పురం గ్రామంలో ఉపాధి కూలీలతో ఈనెల 12న తిప్పర్తి మండలం దుప్పలపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో ఆనంద్ మాట్లాడుతూ..కొన్ని నెలల నుండి ఉపాధి పనులు కల్పించాలని కూలీలు అధికారులను విన్నవించుకున్న నేటికీ పనులు కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యంగా భావించవలసి వస్తుంది అధికారులు వివిధ కారణాలతో ఫోటోలు అప్లోడ్ చేసే వారు లేరని టెక్నికల్ అసిస్టెంట్ నాలుగు గ్రామపంచాయతీలు చూస్తున్నామని కారణాలతో గ్రామంలో పనులు కల్పించకపోవడం వల్ల ఒక్కొక్క కూలికి 80 రోజులు పని దినాలు వేసుకున్న రోజు కూలి 300 చొప్పున 24 వేలు నష్టపోయారని వారు తెలిపారు. పని లేని సమయంలో పనులు కల్పించే కల్పించే ఉద్దేశం ఉపాధి హామీ చట్టం దానిని నీరుగాస్తున్నారని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ముఖ్యంగా ఎంపీడీవో పరిశీలించి తక్షణమే పనులు కల్పించాలని కోరారు.ఈనెల 12న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జరుగుతున్నాయి.ఈ మహాసభలు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాసారం సీనయ్య పుష్పమ్మ శీను ఈశ్వరయ్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# రిటైర్డ్ ఏడిఈ, ఎండి. మాహబూబ్ అలీ మృతి బాధాకరం

**-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ జూన్ 10 ( మహాప్రభ )** ఎలక్ట్రిసిటీ శాఖలో సుదీర్ఘకాలంగా పనిచేసి ప్రజలకు సేవలందించిన ఎండీ మహబూబ్ అలీ (పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె నవీద్ మామ) బుధవారం మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు. దేవరకొండ పట్టణం డిండి రోడ్డు తాహెరా గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంజన్ మృతి బాధాకరం

**-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ డివిజన్ జూన్ 10 ( మహాప్రభ )** చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాగని నిరంజన్ మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం చిత్రియాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నిరంజన్ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరంజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరంజన్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, కేతావత్ శంకర్ నాయక్, వంగూరి పాపయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా. యేకుల రాజారావు



**దేవరకొండ జూన్ 10 ( మహాప్రభ )** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పున్న కైలాస్ నేత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీ డా. యేకుల రాజారావు నల్లగొండలోని వారి నివాసంలో.బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. రాజారావు పున్న కైలాస్ నేత కి పుస్తకాలను బహుకరించి, ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య బోయిని చంద్రమౌళి, యేకుల సురేష్, పంబాల పర్వతాలు తదితరులు పాల్గొని పున్న కైలాస్ నేత కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రధాని మోదీ చారిత్రాత్మక నాయకత్వానికి గడ్డిఅన్నారం డివిజన్‌లో ప్రత్యేక పూజలు.



**గడ్డి అన్నారం 10 జూన్ (మహాప్రభ)** భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ, ప్రపంచ దేశాల మధ్య భారత ఖ్యాతిని మరింత ఉన్నత స్థాయికి చేర్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా 4,398 రోజులు పూర్తి చేసి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి పదవీకాల రికార్డును అధిగమించిన సందర్భంగా బీజేపీ గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాష్ ఆధ్వర్యంలో కోదండరాం నగర్ కాలనీలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. దేశ ప్రయోజనాలే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న మోదీ గారి సేవలు భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అలాగే రాబోయే రోజుల్లో కూడా మోదీ సమర్థ నాయకత్వంలో దేశం మరిన్ని విజయాలను సాధించాలని, ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి ఫలాలు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. దేశ అభివృద్ధి, జాతీయ భద్రత, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ఠను పెంపొందించడంలో మోదీ పాత్ర విశేషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలకూరి రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, శ్రవణ్, బద్దం వివేకానంద రెడ్డి, సతీష్ చారి, బాబు చౌదరి, దినేష్, రఘునందన్ జోషి, వినయ్, టీంకు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ జూన్ 10 ( మహాప్రభ )** దేవరకొండ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కలిపి మొత్తం 246 మంది లబ్ధిదారులకు రూ.2,46,28,536 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచే గొప్ప సంక్షేమ పథకాలే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలన్నారు. వివాహ ఖర్చుల భారం కారణంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్నాయని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకొని, అర్హులైన వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని ప్రయోజనం పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు

**-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**



**దేవరకొండ జూన్ 10 ( మహాప్రభ )** దేవరకొండ నియోజకవర్గంలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై ఎంపీడీవోలు మరియు హౌసింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన పేద కుటుంబాలు ఏ కారణం చేతనైనా ఎల్.3.జాబితాలో ఉన్నట్లయితే, వారి అర్హతలను పరిశీలించి ఎల్.1 జాబితాలోకి మార్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా గుడిసెలు, మిద్దెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి వారికి శాశ్వత గృహాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులకే అందజేయబడతాయని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా, నిజమైన అర్హులను గుర్తించి గృహాలు మంజూరు చేసి గుడిసెలు లేని దేవరకొండ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుతం 226 గుడిసెలు ఉన్నాయని, ఆ కుటుంబాలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటివరకు మీరు నిర్మించుకున్న ఇండ్లకు, బేస్ మెంట్ లెవెల్, స్లాబ్ లెవెల్ గోడలు, పూర్తిగా నిర్మాణం కానీ ఇండ్ల దశను బట్టి ఇందిరమ్మ ఇల్లులోకి మార్చుకొని డబ్బులు డబ్బులు మీ ఖాతాలోకి జమ అయ్యేలా చేస్తాం. ఇందిరమ్మ ఇండ్ల పథకం పేరుతో ఎవరైనా అధికారులు లేదా ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే సస్పెన్షన్ చర్యలు కూడా చేపడతామని హెచ్చరించారు. మొదటి విడతలో మంజూరైన ఇండ్లలో ఇప్పటివరకు బిల్లులు విడుదల కాకపోయిన వాటికి సంబంధించిన సమస్యలను గుర్తించి, అర్హులైన లబ్ధిదారులకు బిల్లుల మొత్తాలు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య



**పాపన్నపేట, జూన్10( మహా ప్రభ )** కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండల పరిధిలోని పొడ్చెన్ పల్లి గిరిజన తాండ లో చోటుచేసుకుంది. పోలీసులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి.పొడ్చెన్ పల్లి గ్రామానికి చెందిన కేతావత్ శ్రీను నాయక్ (28) ఓ ప్రయివేటు పెట్రోల్ పంపులో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన కేతావత్ నిఖిత తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేయగా సంసారం సపిగా సాగి ఇరువురు మగ సంతానం కావడం తో ఆర్థిక ఇబ్బందులతో తరుచు భార్య, భర్తల మధ్య గొడవ జరుగుతుండేదని. మంగళవారం మృతుడు విధులు ముగించుకొని ఇంటికి రాగ భార్య తో గొడవ జరుగడం తో ఈ విషయమై మృతుడు గ్రామ పెద్దల వద్ద చెప్పడం తో గ్రామ పెద్దలు ఇరువురిని పిలిపించి. నచ్చజేప్పి పంపించి వేశారు. అయితే సాయంత్రం మళ్ళ భార్య, భర్తల మధ్య గొడవ చోటుచేసుకోవడం తో తీవ్ర మనోవేదనకు గురైన మృతుడు చస్తేనే సమస్యకు పరిష్కారం అంటు ఇంటి నుండి బయటకు వెళ్ళి తమ వ్యవసాయ క్షేత్రం లో ఉన్న చెట్టుకు ఊరి వేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టి వ్యవసాయ క్షేత్రం లో చెట్టుకు ఊరి వేసుకున్న మృతుణ్ణి గుర్తించి వెంటనే కిందకు దింపి మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచేందున్నట్లు ధ్రువీకరించడం తో మృతుడి తల్లి దేవ్లీ పాపన్నపేట పోలీసుల కు పిర్యాదు చేయడం తో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని కుటింబికులకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాగా మృతుడికి తల్లి దేవ్లీ, భార్య నిఖిత, ఇరువురు కుమారులు ఉన్నారు.

# దేవరకొండ లో ఘనంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్



**దేవరకొండ జూన్ 10 ( మహాప్రభ)** దేవరకొండ పట్టణం పి.పి.ఆర్. ఫంక్షన్ హాల్ లో జె.కె.ఎ. షో టో కాన్,ఇండియా అసోసియేషన్ దేవరకొండ కరాటే మాస్టర్ శ్రీను వారిచే ఆర్క సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్రప్రధానోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంకుముఖ్య అతిదులుగా బి ఆర్ ఎస్. రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్, స్థానిక సి.ఐ. వెంకటరెడ్డి, ఎస్.ఐ రాజు, ఎక్సజ్ ఎస్.ఐ. నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సిహ్మ . పాల్గొన్నారు.తెలంగాణ, ఆంధ్ర చీఫ్ ఎగ్జామినర.రాపోలు సుదర్శన్ వారి సమక్షంలో ఈ యొక్క బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ అధ్యంతం చూపారులనుఆకర్శించింది. ఈ సందర్భంగా సి. ఐ. వెంకటరెడ్డి విద్యార్థుల ఉద్దేశించి కరాటే అనేది ఆత్మ రక్షనే కాకుండా క్రమశిక్షణ, ఏకగ్రత, మానసికస్థర్యం పెంపోందిస్తాయి కానీ నేర్చుకున్న విద్యార్థులు విద్యను తప్పుగావాడకూడదని చెప్పి విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు బెల్ట్ ప్రధానం చేసారు. బి ఆర్ ఎస్ నాయకులు వడ్త్య రమేష్ మాట్లాడుతూ కరాటే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి వారు కరాటేలో మెలుకువలు నేర్చుకొని ఈ యొక్కనియోజకవర్గంకు మంచి గుర్తింపు రావాలని అన్నారు.

# కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**-ఈనెల 18న 'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయండి**

**-ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పిలుపు**

**-నల్గొండ జిల్లా నుండి భారీగా తరలనున్న కాంట్రాక్టర్లు: జిల్లా అధ్యక్షుడు ఏ. శ్రీనివాస్ రెడ్డి**



**దేవరకొండ జూన్ 10( మహా ప్రభ)**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో నిలిచిపోయిన సివిల్ కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న నిర్వహించ తలపెట్టిన 'చలో హైదరాబాద్' మహాసభను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఏ. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హెచ్. ఖురేషి పిలుపునిచ్చారు. అసోసియేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్ డి.వి.ఎన్. రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నల్గొండలో వారు ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 18న హైదరాబాద్‌లో జరిగే ఈ మహాసభకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ముఖ్యంగా నల్గొండ నియోజకవర్గం నుండి 500 మంది, దేవరకొండ డివిజన్ నుండి 50 మందికి పైగా కాంట్రాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**బిల్లులు రాక కాంట్రాక్టర్ల ఆత్మహత్యలు – తీవ్ర ఆవేదన** ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కాంట్రాక్టర్ల ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

**మూడేళ్లుగా అందని నిధులు:** గత మూడు సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ శాఖల్లో రాత్రింబవళు కష్టపడి, అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసినా నేటికీ బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు.

**ఆర్థిక సంక్షోభం – ఆత్మహత్యలు:** సకాలంలో బిల్లులు రాక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక, పెట్టుబడులు మునిగిపోయి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది చిన్న, మధ్యతరహా కాంట్రాక్టర్లు బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు గుండెపోటుతో మరణించారని, కాంట్రాక్టర్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అయోమయంలో కాంట్రాక్టర్లు:** కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి, బకాయిలు మంజూరు చేస్తుందని ఆశగా ఎదురుచూశామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటుతున్నప్పటికీ పెండింగ్ బిల్లుల విడుదలలో ఎలాంటి పురోగతి లేకపోవడంతో కాంట్రాక్టర్లంతా తీవ్ర అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు.

**ప్రభుత్వానికి డిమాండ్లు:**

1. అన్ని ప్రభుత్వ శాఖలలో (R&B, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మున్సిపల్ తదితర) పెండింగ్ లో ఉన్న సివిల్ కాంట్రాక్టర్ల బిల్లులను ఒకే విడతలో విడుదల చేయాలి.
2. పెండింగ్ బిల్లుల ఆలస్యం వల్ల కాంట్రాక్టర్లపై పడుతున్న వడ్డీ భారాన్ని తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
3. భవిష్యత్తులో పనులు పూర్తయిన నిర్ణీత గడువులోనే బిల్లులు చెల్లించేలా శాశ్వత జీవో తీసుకురావాలి.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కాంట్రాక్టర్ల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తక్షణమే బడ్జెట్ కేటాయించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం ఈనెల 18న హైదరాబాద్‌లో నిర్వహించే నిరసన మహాసభకు కాంట్రాక్టర్లు, సబ్-కాంట్రాక్టర్లు మరియు అనుబంధ రంగాల కార్మికులు అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా కంఠారెడ్డి జన్మదిన వేడుకలు..





**- మెదక్ ప్రజలకే నా జీవితం అంకితం**

**- పదవి ఉన్నా లేకున్నా మెదక్ లో నేనున్నా.. నేనుంటా..**

**- కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్**

**- ఇబ్బంది పెట్టి ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుంటా**

**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు తిరుపతి రెడ్డి**

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్,**

**పాపన్నపేట, జూన్10( మహాప్రభ )**
మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి 59వ జన్మదిన వేడుకలు ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గ మాత ఆలయం వద్ద ఘనంగా జరిగాయి. తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, శ్రేయోభిలాషుల మధ్య జరిగిన ఈ వేడుకలలో భాగంగా మొదట కుటుంబ సభ్యులు వన దుర్గ మాతకు బోనాలు సమర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన బర్తే వేడుకల్లో తిరుపతి రెడ్డి కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు ఆయనకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ, ఎలాంటి పదవులు లేకున్నా నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటున్నానని, పదవులు ఉన్నా లేకున్నా మెదక్ విడిచి వెళ్ళనని, తన కుటుంబమంతా సెటిల్ అయ్యి ఉందని, తనకు డబ్బుపై వ్యామోహం లేదని, మెదక్ నియోజకవర్గ ప్రజలకు నా జీవితం అంకితం చేస్తున్నానని అన్నారు. రాబోయే రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తమ కుటుంబమంతా ప్రజాక్షేత్రంలో పనిచేస్తుందని వెల్లడించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన భయపడేది లేదని, కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటానని ఈ సందర్భంగా ఆయన అధికార పార్టీ నాయకులకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల నుంచి దాదాపు 7000 మంది అభిమానులు తరలివచ్చారని పార్టీ శ్రేణులు వెల్లడించారు. ఈ వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉన్న తిరుపతిరెడ్డి కి మంచి భవిష్యత్తు ఉందని, పార్టీ తిరుపతిరెడ్డి సేవలను గుర్తిస్తుందని కొనియాడారు. పద్మాదేవేందర్ రెడ్డి వేడుకల్లో పాల్గొని తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సుప్రభాత్ రావు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలాగౌడ్, వివిధ మండలం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, వివిధ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు.

# వన దుర్గమ్మ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి.

**-వన దుర్గమ్మ సేవలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి...**



**మెదక్ జిల్లా -10జూన్ (మహాప్రభ )**
వన దుర్గమ్మ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏడుపాయల వన దుర్గమ్మ మహిమ అపారమైందని, అమ్మవారి ఆశీస్సులతో మెదక్ జిల్లా ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, కుటుంబాలు సంతోషంగా ఉండాలని, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని, విద్యార్థులు విద్యా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని కోరుకున్నారు. రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, రాష్ట్ర సుభిక్షత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, అన్ని వర్గాల ప్రజలకు శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, పాపన్నపేట్ సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగన్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్, సర్పంచ్ లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో విజయవంతంగా ముగిసిన తొలి విడత గృహ గణన

**17 మంది సూపర్వైజర్లు, 99 మంది ఎన్యుమరేటర్ల కృషితో పూర్తి**



**చింతపల్లి, -10జూన్ (మహాప్రభ )**
2027 జనగణన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తొలి విడత గృహ గణన (హౌస్ లిస్టింగ్ ఆపరేషన్) చింతపల్లి మండలంలో విజయవంతంగా ముగిసింది. మే 11న ప్రారంభమైన ఈ కార్యక్రమం జూన్ 9వ తేదీతో పూర్తయింది. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి గృహాల వివరాలను సేకరించేందుకు 17 మంది ఉపాధ్యాయులను సూపర్వైజర్లుగా, 99 మంది ఉపాధ్యాయులను ఎన్యుమరేటర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులందరికీ తహసీల్దార్ పి. విజయలక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# దేవరకొండ అయ్యప్ప సేవ ట్రస్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక



**దేవరకొండ జూన్ 10( మహాప్రభ)**
అయ్యప్ప సేవా ట్రస్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ సేవా ట్రస్ట్ నూతన కార్యవర్గం ఈరోజు సేవ సదన్ భవనంలో ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా నక్క వెంకటేష్ యాదవ్ కార్యదర్శిగా చిలువేరు శ్రీనివాసులు (డిష్) కోశాధికారిగా తాడూరు సత్యమును ఏకగ్రీవంగా ట్రస్ట్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా వనం చంద్రమౌళి రిటైర్డ్ టీచర్ గుద్దేటి జంగయ్య రిటైర్డ్ టీచర్ గా రఘు రాములు రిటైర్డ్ వార్డెన్ ఎన్నికలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు గురుస్వామి చిలువేరు చంద్రమౌళి మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు గురు స్వామి సోమ నరేందర్ బుడిగే రవీందర్ గౌడ్ చేదేళ్ల వెంకటేశ్వర్లు రాచమల్ల వెంకటేశ్వర్లు గార్లపాటి ఎల్లయ్య గుడి దేవుని మురళి గౌడ్ వాసా వెంకటేశ్వర్లు గార్లపాటి దామోదర్ పగిడిమర్రి రఘురాములు కర్నాటి జనార్ధన్ నీలా సంజీవ్ కుమార్ మాదిని సంధ్యారెడ్డి సంగిశెట్టి జోష్ణ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు నడింపల్లి సత్యం నూతన కారును ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ జూన్ 10 ( మహాప్రభ )**
చందంపేట మండలం పాత కంబాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నడింపల్లి సత్యం కొనుగోలు చేసిన నూతన కారును దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ నడింపల్లి సత్యం కుశుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సత్యం చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చందంపేట మండల మాజీ ఎంపీపీ ఏడుపుల గోవింద్ యాదవ్ , కోరుట్ల మాజీ సర్పంచ్ మాల్లారెడ్డి గారు, పాత కంబాలపల్లి సర్పంచ్ రామావత్ జయరాం గారు, గువ్వలగుట్ట సర్పంచ్ రామావత్ హనుము నాయక్ , కంబాలపల్లి ఉపసర్పంచ్ చిముట ముత్తు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శాంతిగూడెం లో సంపూర్ణ మద్యపాన నిషేధం...

**-ఏకగ్రీవంగా గ్రామ సభలో తీర్మానం నిబంధనలు అక్రమిస్తే జరిమానా**

**-ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నిర్ణయంసర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి భాస్కర్ రెడ్డి**



**దేవరకొండ డివిజన్ జూన్ 10 మహాప్రభ**
నల్లగొండ జిల్లా డిండి మండలంలోని శాంతిగూడెం గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించిన గ్రామ సభ గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామంలో పూర్తి స్థాయిలో సంపూర్ణ మధ్యపాన నిషేదానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాప్ లతోపాటు నాటుసారా, గూడంబా తయారీకి స్వస్తి పలకాలని నిర్ణంచారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజల నిర్ణయం మేరకు తీర్మానించడంతో గ్రామంలో ఎవరు మద్యం అమ్మినా 10,000/-జరిమానా విధించునున్నట్లు తీర్మానించారు. ఈ మేరకు ఈనెల 15 నుండి సంపూర్ణ మధ్యపాన నిషేధం శాంతిగూడెం గ్రామంలో అమలుకానుంది. ఈ సందర్బంగా సర్పంచ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనయ్య, పంచాయతీ కార్యదర్శి వేణు, ఉప సర్పంచ్ వెంకటరమణమ్మ పిచ్చయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ఆయా శాఖల గ్రామ అధికారులు పాల్గొన్నారు.

# చివరి దశలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు.

**-332 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత.**

**-ధాన్యం కొనుగోలు రైతులకు 725.13 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి.**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్ జిల్లా -10జూన్ (మహాప్రభ )**
జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే వరకు 88,672 మంది రైతుల నుంచి 3,89,364.120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 68,413 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 725.13 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిపామన్నారు. ఇప్పటి వరకూ 332 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు. రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# బిజినెస్

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్.. నష్టాల్లో ముగిసిన నిఫ్టీ..

### అమ్మకాల ఒత్తిడితో తగ్గిన లాభాలు



భారతీయ స్టాక్ మార్కెట్లు బుధవారం మిశ్రమ ఫలితాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ స్వల్పంగా (0.9 శాతం) లాభాల బాటపట్టగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ స్వల్పంగా (0.12 శాతం) నష్టపోయింది. అమ్మకాల ఒత్తిడి కారణంగా ఇలా మిశ్రమ ఫలితాలొచ్చాయి. ఉదయం స్టాక్ మార్కెట్ లాభాల్లోనే ప్రారంభమైంది. సెన్సెక్స్ 73,988.27 పాయింట్ల వద్ద లాభాలతో ట్రేడింగ్ ఆరంభమైంది. ఒక దశలో 74,613.01 కి చేరింది. ఇంట్రాడేలో 400 పాయింట్ల లాభాలు పొందింది. చివరికి 64 పాయింట్ల లాభంతో 73,983.18 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 23,425.35 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. చివరకు 27.15 పాయింట్లు నష్టపోయి 23,214.95 పాయింట్ల వద్ద ముగిసింది. క్రూడాయిల్ ధరలు తగ్గడం, అంతర్జాతీయంగా రాజకీయ పరిస్థితులు మారడం వంటివి మొదట సానుకూల ఫలితాలకు కారణమయ్యాయి. చివరకు అమ్మకాల ఒత్తిడి కారణంగా స్వల్ప లాభాలతో సెన్సెక్స్ ముగిసింది. మరోవైపు భారత రూపాయి బుధవారం స్వల్పంగా లాభపడింది. 0.1 శాతం లాభపడి డాలర్‌తో రూపాయి విలువ 95.265 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ ధర స్వల్పంగా (0.24 శాతం) తగ్గి, 88.10 డాలర్ల వద్ద ముగిసింది. అలాగే, బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 0.24 శాతం తగ్గి, 91.23 డాలర్ల వద్ద ముగిసింది. బంగారం ఔన్స్ ధర 4167 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో హిందుస్తాన్ యునీలీవర్, కోటక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐటీసీ, టైటాన్ షేర్లు లాభాలు పొందాయి. ఎఫ్ఎంసీజీ షేర్లు ఎక్కువగా లాభాలు చవిచూశాయి. మారుతి, అదానీ స్పోర్ట్స్, టెక్ మహీంద్రా, ఇండిగో, బజాజ్ ఫినాన్స్ షేర్లు స్వల్పంగా నష్టపోయాయి.

## విస్తరణలో వియోనా

**హైదరాబాద్,**
ఎన్‌పీసీఐ సర్టిఫైడ్ టెక్నాలజీ ఆధారిత సేవలందించే ఫిన్‌టెక్ కంపెనీ వియోనా ఫిన్‌టెక్ తన సేవలను మరింత విస్తరిస్తున్నది. ఇందులో భాగంగా త్వరలో బిల్ పేమెంట్ సేవలను కూడా అందించనున్నట్టు ప్రకటించింది. ఇందుకోసం కంపెనీ ఎన్‌పీసీఐ అనుబంధ సంస్థ ఎన్‌పీసీఐ భారత్ బిల్‌పే లిమిటెడ్ నుంచి బిల్లర్ ఆపరేటింగ్ యూనిట్ సర్టిఫికేషన్ పూర్తి చేసినట్టు తాజాగా వెల్లడించింది.


## సేల్స్‌ఫోర్స్ ఏఐ శిక్షణ




**హైదరాబాద్,**
అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం సేల్స్‌ఫోర్స్...2030 నాటికి దేశవ్యాప్తంగా పది లక్షల మంది ఏఐ ఆధారిత టెక్నాలజీపై శిక్షణ ఇవ్వనున్నట్టు ప్రకటించింది. హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ) ప్రారంభించి పదేండ్లు పూర్తైన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్, సీఈవో అరుంధతీ భట్టాచార్య మాట్లాడుతూ..టెక్నాలజీ రంగంలో వస్తున్న వినూత్న మార్పులకు అనుగుణంగా ప్రతిభాపాటవాలు పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు.

# బడ్జెట్ ధరల్లో రియల్ మీ కొత్త ఫోన్..

### - మూడు వేరియంట్లలో అందుబాటులోకి..!



స్మార్ట్‌ఫోన్ ప్రియులకు ముఖ్యంగా మొబైల్ బ్యాటరీ త్వరగా అయిపోతుందని బాధపడేవారికి రియల్‌మీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. సరికొత్త సాంకేతికతతో, కళ్లు చెదిరే ఫీచర్లతో రియల్‌మీ Realme P4R 5G స్మార్ట్‌ఫోన్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ ఫోన్‌లో ఏకంగా 8,000ఎంఏహెచ్ బ్యాటరీని అమర్చారు. ఇంత భారీ బ్యాటరీ ఉన్నప్పటికీ ఫోన్ కేవలం 8.8 ఎంఎం మందంతో చాలా స్లిమ్‌గా ఉండటం విశేషం. యువతను, గేమర్లను టార్గెట్ చేస్తూ రకరకాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫీచర్లతో ఈ మిడ్-రేంజ్ ఫోన్‌ను కంపెనీ డిజైన్ చేసింది. ఈ ఫోన్ ధర రూ.18,999 నుంచి ప్రారంభమవుతోంది. మూడు వేరియంట్లలో లభించే ఈ ఫోన్ ల్యావెండర్ గ్లేర్, సిల్వర్ గ్లేర్, టైటానియం గ్లేర్ రంగుల్లో లభిస్తుంది. 4+దీ రామ్ ం 128GB స్టోరేజ్ వేరియంట్ ఫోన్ ధర రూ.18,999, 6GB రామ్ ం 128+దీ స్టోరేజ్ వేరియంట్ ఫోన్ ధర రూ.20,999, అదేవిధంగా 6GB రామ్ ం 256GB స్టోరేజ్ వేరియంట్ ధర రూ.22,999 గా నిర్ణయించారు. ఈ ఫోన్‌ను రియల్‌మీ అధికారిక వెబ్‌సైట్‌తోపాటు ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలు చేయవచ్చు. ఈ ఫోన్‌లోని 8,000mAh బ్యాటరీకి తోడుగా 45ఔ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ ఉంది. ఈ ఫోన్‌ను ఒక్కసారి ఛార్జ్ చేస్తే సాధారణంగా వాడేవారికి ఏకంగా 3 రోజులపాటు బ్యాటరీ బ్యాకప్ వస్తుందని కంపెనీ చెబుతోంది. అలాగే నాన్‌స్టాప్‌గా 12.5 గంటల పాటు ఫ్రీ ఫైర్ గేమ్, 26.9 గంటల నావిగేషన్, 21.6 గంటల యూట్యూబ్ వీడియోలు, 6.5 రోజులపాటు నిరంతరాయంగా మ్యూజిక్ ప్లేబ్యాక్ ఆనందించవచ్చు. ఇందులో మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్‌ను వాడారు. గేమింగ్ ఆడేటప్పుడు ఫోన్ వేడెక్కకుండా ఉండటానికి 5,300 చదరపు మిల్లీమీటర్ల విస్తీర్ణం కలిగిన వేపర్ ఛాంబర్ కూలింగ్ సిస్టమ్‌ను ఏర్పాటుచేశారు. ఇది సరికొత్త ఆండ్రాయిడ్ 16 బేస్డ్ రియల్‌మీ UI 7.0 ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేస్తుంది. 6.8 అంగుళాల హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లేతో పాటు స్మూత్ గేమింగ్ కోసం 144ఒఓ రీఫ్రెష్ రేట్ ఇవ్వడం విశేషం. ఫోన్ వెనుక భాగంలో 50 మెగాపిక్సెల్ మెయిన్ ఏఐ కెమెరాతోపాటు సెకండరీ లెన్స్ ఉంది. సెల్ఫీల కోసం 8 మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఇచ్చారు. ఫోన్ బ్యాక్ ప్యానెల్‌పై నోటిఫికేషన్ల కోసం ప్రత్యేకంగా 'ఏఐ పల్స్ లైట్' అనే లైటింగ్‌ను ఇచ్చారు. దీన్ని యూజర్లు తమకు నచ్చినట్లు 9 రంగుల్లో, 5 రకాల స్పీడ్ సెట్టింగ్స్‌తో కస్టమైజ్ చేసుకోవచ్చు.

# స్పోర్ట్స్

# పసికూన చేతిలో ఘోరంగా ఓడిన పాకిస్తాన్..



ఐసీసీ ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్-2026 ప్రధాన టోర్నమెంట్ ప్రారంభానికి ముందే పాకిస్తాన్ మహిళల జట్టుకు వరుస పరాజయాలు ఎదురవుతున్నాయి. మంగళవారం డెర్బీలోని కౌంటీ గ్రౌండ్‌లో స్కాట్లాండ్‌తో జరిగిన తన రెండవ, చివరి వార్మప్ మ్యాచ్‌లో పాకిస్తాన్ 41 పరుగుల తేడాతో (డీఎల్ఎస్ పద్ధతి ప్రకారం) పరాజయం పాలైంది. వర్షం కారణంగా నిలిచిపోయిన ఈ మ్యాచ్‌లో స్కాట్లాండ్ అద్భుత ప్రదర్శనతో పాక్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ మొదట స్కాట్లాండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. స్కాట్లాండ్ ఓపెనర్ డార్సీ కార్టర్ (36 బంతుల్లో 45 పరుగులు) జట్టుకు బలమైన ఇన్నింగ్స్ అందించింది. ఆమె మరో ఓపెనర్ కేథరిన్ ఫ్రేజర్ (19)తో కలిసి మొదటి వికెట్‌కు 6 ఓవర్లలోనే 41 పరుగులు జోడించింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన స్కాట్లాండ్ కెప్టెన్ కేథరిన్ బ్రైస్ మైదానంలో పరుగుల విధ్వంసం సృష్టించింది. కేవలం 43 బంతుల్లోనే 11 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 94 పరుగులు చేసి తృప్తిగా సెంచరీ చేజార్చుకుంది. ఆమె మెరుపు ఇన్నింగ్స్ కారణంగా స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగుల భారీ స్కోరు సాధించింది. పాక్ బౌలర్లు క్రమంగా వికెట్లు తీసినప్పటికీ, ఫీల్డర్ల పేలవమైన ప్రదర్శన కారణంగా బ్రైస్‌ను అడ్డుకోలేకపోయారు. ఇన్నింగ్స్ చివరి బంతికి ఆమె రనౌట్ అయింది. 192 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ మహిళల జట్టు ఆరంభంలోనే చేతులెత్తేసింది. మొదటి ఐదు ఓవర్లలోనే గుల్ ఫెరోజా, సైరా జబీన్, ఆయేషా జాఫర్ వంటి కీలక వికెట్లను కోల్పోయి తీవ్ర ఒత్తిడిలో పడింది. స్కాట్లాండ్ బౌలర్ రాచెల్ స్లేటర్ తన రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు తీసి పాక్‌ను కోలుకోలేని దెబ్బతీసింది. 9 ఓవర్లు ముగిసేసరికి పాకిస్తాన్ 62 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో హఠాత్తుగా కురిసిన వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయింది. ఎంతకీ వర్షం తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను రద్దు చేసి, డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం స్కాట్లాండ్‌ను 41 పరుగుల తేడాతో విజేతగా ప్రకటించారు. తమ మొదటి వార్మప్ మ్యాచ్‌లో శ్రీలంక చేతిలో 9 వికెట్ల తేడాతో ఓడిపోయిన పాకిస్తాన్‌కు, ఇది వరుసగా రెండవ పరాజయం. ఈ ఆదివారం (జూన్ 14న) ఎడ్జ్‌బాస్టన్ వేదికగా సాంప్రదాయ ప్రత్యర్థి భారత్‌తో జరగబోయే తమ తొలి ప్రపంచకప్ గ్రూప్ మ్యాచ్‌కు ముందు ఈ వరుస ఓటములు పాక్ జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాయి. మరోవైపు, ఉత్సాహంలో ఉన్న స్కాట్లాండ్ జట్టు జూన్ 13న ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా ఐర్లాండ్‌తో తలపడనుంది. ఈ ప్రపంచకప్ టోర్నీలో గ్రూప్-ఎ లో భారత్, పాకిస్తాన్‌లతో పాటు ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లు ఉన్నాయి. గ్రూప్-బి లో ఆతిథ్య ఇంగ్లాండ్, డిఫెండింగ్ ఛాంపియన్ న్యూజీలాండ్, వెస్టిండీస్, శ్రీలంక, స్కాట్లాండ్, ఐర్లాండ్ జట్లు ఉన్నాయి. కాగా, ఈ మెగా టోర్నమెంట్ శుక్రవారం బర్మింగ్‌హామ్‌లో ఇంగ్లాండ్-శ్రీలంక మ్యాచ్‌తో అధికారికంగా ప్రారంభం కానుంది.

## ఆఫ్ఘనిస్తాన్‌తో వన్డే సిరీస్‌కు కోహ్లీ దూరం



ఇండియా క్రికెట్ ఫ్యాన్స్‌కు ఒకేసారి గుడ్ న్యూస్, బ్యాడ్ న్యూస్ వచ్చాయి. ఆఫ్ఘనిస్తాన్‌తో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టీమిండియా సీనియర్ ప్లేయర్స్ రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా జట్టులోకి తిరిగి రానున్నారు. బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్వహించిన ఫిట్‌నెస్ అసెస్‌మెంట్‌లో వీరిద్దరూ సక్సెస్‌ఫుల్‌గా పాస్ అయినట్లు ఏఎన్ఐ వర్గాలు తెలిపాయి. ఐపిఎల్ 2026 సీజన్ లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతున్నప్పుడు రోహిత్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో, హార్దిక్ బ్యాక్ స్పాజమ్స్ సమస్యతో ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు ఫిట్‌నెస్ క్లియరెన్స్ రావడంతో త్వరలోనే వీరు నేషనల్ స్క్వాడ్‌తో కలవనున్నారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ హ్యామ్‌స్ట్రింగ్ ఇంజూరీ కారణంగా ఈ వన్డే సిరీస్ నుంచి కంప్లీట్‌గా రూల్ అవుట్ అయ్యాడు. ఐపిఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్ డిఫెండ్ చేసుకున్న టైంలో కోహ్లీకి ఈ గాయమైంది. కోహ్లీ రికవరీ టైమ్‌లైన్‌పై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అప్‌డేట్ ఇచ్చాడు. గాయం జరిగి ఇంకా వారం కూడా కాలేదని, ఫిజియోలు పరిశీలిస్తున్నారని చెప్పాడు. ఇంగ్లాండ్ వన్డే సిరీస్ నాటికి కోహ్లీ ఫిట్ అయ్యే ఛాన్స్ ఉన్నప్పటికీ, అది కచ్చితమైన సమాధానం కాదని అగార్కర్ స్పష్టం చేశాడు. కోహ్లీ ప్లేస్‌లో యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను వన్డే స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. ఇండియా, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జూన్ 13 నుంచి వన్డే సిరీస్ స్టార్ట్ కానుంది. మొదటి వన్డే జూన్ 13న ధర్మశాలలో జరుగుతుంది. రెండో వన్డే జూన్ 17న లక్నోలో, చివరి వన్డే మ్యాచ్ జూన్ 20న చెన్నైలో నిర్వహించనున్నారు. శుభ్‌మన్ గిల్ ఈ సిరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, శ్రేయాస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చూసుకోనున్నాడు. కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్ వికెట్ కీపర్లుగా ఉన్నారు. నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే ఈ వన్డే స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నారు.

# ఒలింపిక్స్‌లో కోహ్లీని ఆడించాలి..

### టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్




లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ 2028లో విరాట్ కోహ్లీని ఆడించాలని టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్ సూచించాడు. విరాట్ కోహ్లీ క్లాస్ బ్యాటింగ్‌కు టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసం తోడైతే టీమిండియాకు తిరుగుండదని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. 128 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒలింపిక్స్‌లోకి క్రికెట్ రీఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒలింపిక్ స్వర్ణమే లక్ష్యంగా టీమిండియా సిద్ధమవుతోంది. విశ్వక్రీడల్లో బరిలోకి దిగే భారత క్రికెట్ టీమ్ కూర్పుపై చర్చ మొదలైంది. తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడిన శ్రీశాంత్.. ఒలింపిక్స్ ఆడేలా విరాట్ కోహ్లీని ఒప్పించాలని సెలెక్టర్లకు సూచించాడు. 'మనం ఒలింపిక్ స్వర్ణం గురించి మాట్లాడుకుంటున్నాం. అలాంటి మెగా టోర్నీలో విరాట్ కోహ్లీ తప్పకుండా ఆడాలని నేను అభ్యర్థిస్తున్నాను. అతని అపార అనుభవం, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ లాంటి కుర్రాడి దూకుడు కలిస్తే ఆ జట్టు అద్భుతంగా ఉంటుంది. సీనియర్, జూనియర్ ఆటగాళ్ల కలయికతో జట్టును బలోపేతం చేయవచ్చు. విరాట్ కోహ్లీకి టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించినా.. ఒలింపిక్స్ ఆడేలా అతన్ని సెలెక్టర్లు ఒప్పించాలి. విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్‌ను పరిగణనలోకి తీసుకోవాలి. ఇది వివాదాస్పదం కావొచ్చు.. కానీ దయచేసి విరాట్‌ను ఒలింపిక్స్ జట్టులోకి తీసుకోండి అని సెలక్టర్లను కోరుతున్నాను'అని శ్రీశాంత్ చెప్పుకొచ్చాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం అంతర్జాతీయ టీ20లకు విరాట్ కోహ్లీ వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన వైభవ్ సూర్యవంశీ.. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 776 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచి ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా వైభవ్ సత్తా చాటితే ఒలింపిక్స్ జట్టులో ఉంటాడు. 1900 సంవత్సరం తర్వాత మళ్లీ ఇప్పుడే ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను భాగం చేశారు. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో పురుషుల, మహిళల విభాగాల్లో ఆరు జట్ల చొప్పున టీ20 ఫార్మాట్‌లో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. క్రికెట్‌తో పాటు బేస్‌బాల్/సాఫ్ట్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోస్, స్క్వాష్‌లను కూడా చేర్చారు.



## నువేక్ష గ్లామర్ షో.. కేకపెట్టించే ఫోటోలు!


# 'ఆల్ఫా' టీజర్ రిలీజ్

## యాక్షన్‌తో అదరగొట్టిన అలియా భట్..




యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ సినిమా 'ఆల్ఫా' టీజర్ బుధవారం విడుదలైంది. శివ్ రావల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రంగా వస్తున్న ఈ సినిమాలో అలియా భట్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపించింది. ఈ టీజర్‌లో అలియా భట్ ఒక ట్రైన్డ్ కిల్లర్‌గా శత్రువులపై విరుచుకుపడుతూ కనిపించగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఆమెకు తండ్రిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అలియా భట్ కేవలం ఒక సాధారణ అమ్మాయిలా కాకుండా, చిన్నప్పటి నుంచే పోరాటాల మధ్య పెరిగిన ఒక ప్రమాదకరమైన హంతకురాలిగా కనిపించబోతుంది. భారీ యాక్షన్ సీన్లు, గన్‌ఫైట్లు, ఫైటింగ్‌లతో ఆమె అదరగొట్టింది. ఈ టీజర్ సినిమాలోని యాక్షన్‌ను చూపించడమే కాకుండా, అలియా భట్, బాబీ డియోల్ పాత్రల మధ్య ఉండే బలమైన బంధాన్ని కూడా చూపిస్తోంది.మరోవైపు ఈ సినిమాలో మరో హీరోయిన్ శర్వరి కూడా నటిస్తోంది. రాబోయే రోజుల్లో ఆమె పాత్రకు సంబంధించిన వివరాలను చిత్ర బృందం ప్రకటించనుంది. బాలీవుడ్‌లో ఇద్దరు హీరోయిన్లు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న అరుదైన భారీ యాక్షన్ సినిమా ఇది. యాక్షన్, సెంటిమెంట్, సస్పెన్స్, కామెడీ కలబోతగా వస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ మూవీ 2026, జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# ఇంకాస్త ఆలస్యంగా జైలర్-2?



సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో వచ్చిన 'జైలర్' సినిమా బాక్సాఫీస్ వద్ద రజనీ స్టామినా ఏంటో తెలియజేసింది. ప్రస్తుతం ఆ సినిమాకు సీక్వెల్‌గా 'జైలర్-2' రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం తమిళ మీడియాలో వినిపిస్తున్నది. 'జైలర్-2' రఫ్‌కట్ చూశాక, కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ని రీషూట్ చేయాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చారట. 'జైలర్'లో రజనీ మార్క్ మాస్ ఎలివేషన్స్ ఉన్నా.. యాక్షన్ సీక్వెన్సులు మాత్రం సహజసిద్ధంగా ఉంటాయి. కానీ 'జైలర్-2' యాక్షన్ సీక్వెన్స్‌లో అసహజత్వం గోచరించడంతో రీషూట్ నిర్ణయానికి మేకర్స్ వచ్చినట్టు వినికిడి. ఈ కారణంగా ఈ సినిమా విడుదల తేదీ కూడా మారే అవకాశం ఉందని తమిళ మీడియా కోడై కూస్తున్నది. నిజానికి 'జైలర్-2'ను సెప్టెంబర్‌లో విడుదల చేయాలనుకున్నారు. ఈ తాజా పరిణామాల వల్ల దీపావళి కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్టు సమాచారం.

## బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతున్న పెద్ది..

### ఆరు రోజుల్లో రూ.332 కోట్లకు పైగా వసూళ్లు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణను అందుకుంటున్న ఈ చిత్రం వసూళ్ల పరంగా కూడా సత్తా చాటుతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి సంచలనం సృష్టించింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో క్రీడలు, భావోద్వేగాలు, కుటుంబ బంధాలు, పోరాట స్ఫూర్తి వంటి అంశాలను దర్శకుడు బుచ్చిబాబు సాన ఆకట్టుకునే విధంగా చూపించారు. ముఖ్యంగా రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులు, అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటించగా, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ, రవికిషన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం కూడా సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి.సినీ వర్గాల సమాచారం ప్రకారం 'పెద్ది' చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.218.50 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సినిమా పూర్తిస్థాయి విజయాన్ని నమోదు చేయాలంటే దాదాపు రూ.220 కోట్ల షేర్ వసూలు చేయాల్సి ఉంటుంది. అంటే గ్రాస్ పరంగా రూ.440 కోట్ల మార్క్‌ను అందుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు రూ.332 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన నేపథ్యంలో బ్రేక్ ఈవెన్ చేరుకోవడానికి మరో రూ.108 కోట్ల గ్రాస్ అవసరమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 'పెద్ది' ఇప్పటికే బ్రేక్ ఈవెన్ సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రధాన కేంద్రాల్లో డిస్ట్రిబ్యూటర్లు లాభాల బాట పట్టినట్లు సమాచారం. మిగిలిన ప్రాంతాల్లో కూడా సినిమా నిలకడగా వసూళ్లు సాధిస్తుండటంతో మరో నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి స్థాయిలో బ్రేక్ ఈవెన్‌ను అందుకునే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు



# లాంగ్ బ్రేక్ తర్వాత కమ్‌బ్యాక్‌కు సిద్ధమైన కత్రినా కైఫ్..

## – ఓటీటీపై కూడా ఫోకస్!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ మరోసారి వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. పెళ్లి, వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు కుటుంబ బాధ్యతల్లో బిజీగా ఉన్న కత్రినా గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్నారు. అయితే ఇప్పుడు ఆమె మళ్లీ కెమెరా ముందుకు రావడానికి ఆసక్తి చూపుతున్నట్లు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల పలువురు దర్శకులు, నిర్మాతలు వినిపిస్తున్న కథలను కత్రినా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈసారి ఆమె కేవలం కమర్షియల్ సినిమాలకే పరిమితం కాకుండా, తన పాత్రకు ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారట. బలమైన కథాంశాలు, కొత్త తరహా పాత్రల కోసం ఆమె ఎదురుచూస్తున్నట్లు సమాచారం.డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కత్రినా కూడా ఓటీటీ ప్రాజెక్టులపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వెబ్ సిరీస్‌లు, డిజిటల్ ఒరిజినల్స్, మహిళా ప్రధాన కథలపై ఆమె ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారని బీ–టౌన్‌లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం పలు ప్రముఖ ఓటీటీ సంస్థలు కత్రినాతో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రాజెక్టులపై అధికారిక ప్రకటన మాత్రం ఇంకా వెలువడలేదు. కత్రినా చేయబోయే కొత్త సినిమాలు, డిజిటల్ ప్రాజెక్టులపై ఈ ఏడాది చివర్లో స్పష్టత వచ్చే అవకాశముందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే కొన్ని కథలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అన్ని అనుకున్నట్లే జరిగితే వచ్చే ఏడాది నుంచి కత్రినా మళ్లీ షూటింగ్‌లతో బిజీ కానున్నారు. అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆమె కమ్‌బ్యాక్ కోసం ఇప్పటికే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కత్రినా చివరిసారిగా మేరీ క్రిస్‌మస్ చిత్రంలో నటించారు. ఈ సినిమాలో ఆమెకు జోడీగా విజయ్ సేతుపతి కనిపించారు. విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం తర్వాత ఆమె కొత్త ప్రాజెక్టులను ప్రకటించలేదు. ప్రస్తుతం భర్త విక్కీ కౌశల్‌తో కలిసి కుటుంబ జీవితాన్ని ఆస్వాదిస్తున్న కత్రినా, త్వరలోనే కొత్త కథలు, కొత్త పాత్రలతో ప్రేక్షకుల ముందుకు రావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కత్రినా కైఫ్ గ్రాండ్ కమ్‌బ్యాక్‌పై అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఆమె తదుపరి ప్రాజెక్ట్ ఏంటనే విషయంపై ఇప్పుడు బాలీవుడ్‌లో చర్చలు జోరుగా సాగుతున్నాయి.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com